THE ANDHRA PATRIKA, MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 153 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 3—9—1951 వెల 1 అణా, పోస్టేజి 0—1—2.

318053

హైదరాబాద్ సంస్థానభవిష్యత్తుపై నిజాం నవాబు అడియాస

'నూనెసమస్యపై పర్షియా ప్రతిపాదనలు మారవు'

ప్రధాని మొసాదిక్ స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 1 : నూనెపరిశ్రమ జాతిపరంచేసే చట్టానికి అనుగుణంగా పర్షియా చేసిన ప్రతిపాదనలను ఏసందర్భంలోను మార్పుచేయడం జరగదని పర్షియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ నేటిరాత్రి ప్రకటించారు. ఆయన ప్రసంగాన్ని టెహరాన్ రేడియో ప్రసారం చేసినది.

డాక్టర్ మొసాదిక్ ఇంకా ఇలా ప్రకటించారు : "అమెరికా కోరిన మీదట బ్రిటిషుప్రభుత్వంతో రాయబారాలు జరపడానికి పర్షియా ప్రభుత్వం అంగీకరించినది. కాని, నూనె తగాదా పరిష్కారానికి బ్రిటన్ చేసిన ప్రతిపాదనలు పర్షియాకు నష్టదాయకమైనవి. నూనెపరిశ్రమ జాతిపరంచేసే చట్టానికికూడా అవి విరుద్ధంగా ఉన్నవి. అందువల్ల పర్షియా వాటిని అంగీకరించడం అసంభవమైనది. నూనెపరిశ్రమ జాతిపరం చేసే చట్టాన్ని అమలుపరచడానికి పర్షియా ప్రభుత్వం కృతనిశ్చయులై ఉన్నది. పర్షియా ఎంతటి కష్టాలనైనా సహించి ఈ విధానాన్ని అనుసరించగలదు. పర్షియా ప్రతిపాదనలను లోకడు ప్రచురించడమైనది. ఏ సందర్భంలోను వాటిని మార్పుచేయడం జరగదు. ఈ విషయంలో పర్షియా తన అభిప్రాయాలను బ్రిటన్‌కు తెలియపరిచినది. ఆ ప్రాతిపదికపై బ్రిటన్‌తో సంభాషణలు పునఃప్రారంభించడానికి పర్షియా సంసిద్ధంగా ఉన్నది."

"నూనెపరిశ్రమ జాతిపరం చేసే చట్టం ద్వారా పర్షియా తన ఆర్థికంగా లాభదాయకమైన వనరులపై కొత్త ఒడంబడిక జరుపుకోనడానికి అవకాశం లభించినది. ఈ అవకాశం విడిచిపెట్టుకోన కూడదు. తమ పరిస్థితికి భంగం కలుగకుండా చేసుకొనడానికై బ్రిటిషువారు పర్షియాను బెదరించి, ఆర్థికంగా ఒత్తిడి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అందువల్లనే నూనెపరిశ్రమ నిర్వహణకు పర్షియా ప్రభుత్వం ఇంతవరకు విదేశీయ నిపుణులను కుదర్చలేక పోయినది."

త్వరలో నూనె విక్రయం

టెహరాన్, సెప్టెంబరు 1: బ్రిటిష్ పనివారు అబదాన్‌లో ఉన్నా లేక పోయినా సాధ్యమైనంత త్వరలో విదేశాలకు నూనె విక్రయించడం ప్రారంభమౌతుందని జాతీయనూనె సంస్థ కార్యదర్శి హుస్సేన్ మక్కీ ఈరోజున ప్రకటించారు.

"ఇప్పటి ప్రపంచ ధరలకు నూనె విక్రయించే నిమిత్తం విదేశాలతో రాయబారాలు జరుగుతున్నవి. ఏప్రిల్‌లో పర్షియనుండి తొలగించబడిన ముగ్గురు పర్షియను ఆప్రెంటిసులనుతిరిగి చేర్చుకొనడానికి నిరాకరించిన ఎనమండుగురు బ్రిటిష్ ఉద్యోగులు బ్రిటన్ తిరిగి వెళ్ళుతున్నారు. ఇది సంతోషకరమైన విషయం. విదేశాల నూనె నౌకలువస్తే నాటిలో నూనె నింపడానికి బ్రిటిష్ పనివారిని నియమించడం జరుగుతుంది. అందుకు నిరాకరించే బ్రిటిషువారిని తొలగించవలసి వస్తుంది. పర్షియాకు నూనె నౌకలు విక్రయించడానికి చాల విదేశీయ సంస్థలు అంగీకరించినవి. ఈ విషయాన్ని జాతీయ సంస్థ పరిశీలిస్తున్నది."

నూనె గనులలో పని చేయడానికి జర్మను సాంకేతిక పనివారి వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను అంగీకరించుమని ఐడాన్‌లోని అధికారులకు సూచించినట్లు ఉపప్రధాని హుస్సేన్ ఫాతిమీ ప్రకటించారు. నూనె పరిశ్రమ జాతిపరం చేసే చట్టాన్ని అమలు పరచడం ముగిసిన వెంటనే మొసాదిక్ నాయకత్వం క్రింద ఉన్న మంత్రివర్గం రాజీనామా సమర్పిస్తుందని ఆయన చెప్పారు.

ఢిల్లీ మున్సిపల్ ఎన్నికః కాంగ్రెస్ గెలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి లాలాకృష్ణనారాయణ్ భారతీయ జనసంఘం అభ్యర్థి జగన్నాథ శర్మను 132-99వోట్లతో ఓడించారు. ఇది కాంగ్రెస్ ప్రథమ విజయము. కాంగ్రెసు జనసంఘమును ఓడించుట చాలా ముఖ్యమైనది.

సర్వోదయ పథకం ద్వారా సోషలిజం

జయప్రకాశ్ నారాయణ్ విశ్వాసము

లండన్, సెప్టెంబరు 1: "సోషలిజము స్థాపనకు సర్వోదయ పథకము ప్రబల సాధనము. ఈ పథకం కేవలము ఊహాగానంపై ఆధారపడినది కాదు. సాంఘిక విప్లవానికి ఒక నిశ్చితమైన కార్యక్రమం చూపే టటువంటిది. నూతన సాంఘిక వ్యవస్థ చిత్రాన్ని కండ్ల యెదుట చూడడానికి మొదటి ప్రయత్నము" అని భారత సోషలిస్టు నాయకుడగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు అంతర్జాతీయ సోషలిస్టు పత్రికలో ఒకవ్యాసం వ్రాస్తూ చెప్పుతున్నారు.

"ఈ పథకము గాంధిమహాత్ముని సిద్ధాంతాలపై ఆధారపడివున్నది. అందరికీ సమానావకాశాలు కలిగించే సాంఘికవ్యవస్థను, వర్గవర్గరహితమగు సాంఘికవ్యవస్థను అహింసాత్మకమైన సహకార సాంఘిక వ్యవస్థను యేర్పరచడమే ఈ పథకము యొక్క ఉద్దేశము. గాంధి నిర్మాణ కార్యక్రమ వర్కర్లున్నూ సోషలిస్టు పార్టీవారున్నూ కలిసి నూతన సాంఘిక వ్యవస్థ స్థాపనకు కృషి చేయడం అవసరమని కొంతకాలంగా నేను భావిస్తున్నాను. భారత దేశంలో సోషలిస్టులు గాంధి తత్వంయెడల ఉదాసీన భావం వహిస్తే సోషలిజమునకు ముప్పువాటిల్లుతుంది. హింసాత్మకమును, ఘోరమును అయిన స్టాలిన్ తత్వానికి ప్రత్యామ్నాయంగా మహాత్మగాంధి ఈ మార్గం చూపారు. గాంధితత్వంయెడల సోషలిస్టులు ఔదాసీన్యం చూపే యెడల సోషలిజము మూలసిద్ధాంతాలకే భంగం కలుగుతుంది. గాంధి తత్వాన్ని అర్థం చేసికొని, సోషలిజము స్థాపించడానికి దానిలో నుండి యెంత తీసికొన వీలగునో అంత తీసికొనడం సోషలిస్టు సిద్ధాంతుల కర్తవ్యము అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు వ్రాస్తున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: అమెరికాయందలి భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ యిప్పుడు పండిత నెహ్రూగారితో కలిసి కాశ్మీరులో విశ్రాంతి పుచ్చుకొంటున్నది. వచ్చేవారం ఆమె సమాలోచనలకై ఢిల్లీ వచ్చి ఇక్కడినుంచి అమెరికాకు బయలుదేరి వెళ్లుతుంది.

భారత ముస్లిములకు సంపూర్ణ రక్షణ

సర్ సుల్తాన్ అహమ్మద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: భారత రిపబ్లికన్ రాజ్యాంగ విధానాన్ని అనుసరించి భారత ముస్లిములకు సంపూర్ణ రక్షణ కలదని రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ మాజీ సభ్యుడగు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు నేడు రేడియో ఉపన్యాసంచేస్తూ ప్రకటించారు.

"భారత ప్రభుత్వనాయకుడు, భారత ప్రజల నాయకుడు అయిన పండిత నెహ్రూగారు ఉదారమైన రాజకీయ దృక్పథంకలవాడు. సౌజన్యఖని. యీ కారణంచేత భారతదేశము నందలి ప్రస్తుత రాజకీయ, ఆర్థిక జీవనంలో తమకు న్యాయమైనట్టి, అర్హమైనట్టి స్థానము లభించదనే భయము భారత ముస్లిములకు ఆవంతగూడలేదు. ముస్లిములు అధికంగా వున్న ప్రాంతాలు, లేక భూభాగాలు ముస్లిమ్ రాజ్యంలో భాగాలుగా వుండాలనే సిద్ధాంతాన్ని భారత ముస్లిములు యెందుకు అంగీకరించరో ఇందువల్ల స్పష్టంకాగలదు. భారత ముస్లిములు నాలుగుకోట్లమంది భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారు. ఈ కారణంచేత, కాశ్మీరీలు ముస్లిములగుటవల్ల కాశ్మీరు పాకిస్థానులో చేరాలనేవాదము భారత ముస్లిములకు అర్థవిరహితమైనది" అని సర్ సుల్తాన్ అహమ్మద్ గారు తమ ఉపన్యాసంలో చెప్పుతున్నారు.

'వచ్చేఎన్నికల్లో వోటర్లనిర్ణయమే దేశభవిష్యత్తుకు ఆధారం'

దేశసమస్యలను ప్రజలుపూర్తిగా అవగాహనచేసుకోవాలి: ఔరంగాబాద్‌లో రాజెన్‌బాబు ఉద్బోధ

ఔరంగాబాదు, సెప్టెంబరు 1:"రానున్న ఎన్నికలు పోటీ చేసేవారికే కాదు, వోటర్లకు కూడా పరీక్ష వంటివి," అని రాజేంద్రప్రసాదుగారు ఇక్కడి ఒక బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు. "వారి తీర్పును విలాటి విచక్షణలతోను కళంక పరచరాదు. వారి నిర్ణయం పైననే దేశభవిష్యత్తు ఆధారపడి వుంది. కాబట్టి, తొందరపడి ఒక నిర్ణయానికి వచ్చేముందు వారు ఈ విషయం అతిముఖ్యంగా జ్ఞాపకం పెట్టుకోవాలి.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు బాగా గ్రహించాలి. వాటిని పరిష్కరించడానికి పాటుపడాలి. అప్పుడే దేశానికి అసాంఘిక శక్తులనుండి విమోచనం" అని రాజెన్‌బాబుగారు ప్రజలను హెచ్చరించారు.

అంతకు ముందు సంస్థానాధిపతులను గురించి మాట్లాడుతూ, సంస్థానాలు యూనియన్‌లో విలీనమైనంతమాత్రాన వారు తమ హక్కులు కోల్పోలేదని, ఇప్పుడు వారి హక్కులు వారిసంస్థానాలకు మాత్రమే పరిమితంకాక దేశమంతటా విస్తరించాయని రాజేంద్రప్రసాదుగారు చెప్పారు.

ఈ ఎన్నికల్లో వోటర్లు గట్టి పట్టుదల పట్టి, నిజాయితీ, న్యాయదృష్టి, సేవాదృష్టి గలవారిని మాత్రమే శాసనసభలకు సభ్యులుగా ఎన్నుకోవాలి.

ఇంకొక సంగతి ఏమనె లిదబడిని అష్టకష్టాలుపడి సాధించిన స్వాతంత్ర్యానికి, ఎలాంటి ముప్పు రాకుండా సర్వంగా నిలుపుకోవడానికి దేశంలో పలగట్టి జాగరూకత ఇప్పుడు చాలా అవసరమై వుంది. అటువంటి జాగరూకత దేశంలోని వివిధ మతవర్గాలవారూ ఏకమనస్సుతో మెలగి సౌహార్దంతోనూ, సహనంతోనూ సమష్టిగా పాటుపడినప్పుడే సాధ్యమవుతుంది. స్వాతంత్ర్య ప్రతిపత్తి లభించేతో ఇప్పుడు మనిషికి మనిషికి మధ్య వర్ణాలు తొలగిపోయాయి. సమానావకాశాలు పొందే యోగ్యత ఇప్పుడు అందరికీ వుంది. సేవాదీక్ష, గుణశీలాలూ, యోగ్యత న్యాయదృష్టి ఉన్నట్టయితే సరి, ఎవరైనా ఎంతటి ఉన్నతపదవినైనా అధిష్ఠించడానికి అపేక్షించవచ్చు. అదియేకాదు, ఇండియా అధ్యక్షుడు కూడా కావచ్చు.

హైదరాబాదులో రాజన్‌బాబు మూడవరోజు కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 31: హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసుకై 6 లక్షల రూ.ల అంచనాతో కట్టిస్తున్న 'గాంధి భవనా'ను రాజెన్‌బాబుగారుఇవాళ వెళ్ళి చూచి వచ్చారు. అక్కడ మాడపాటి రామచంద్రరావు, జనార్దనరావు దేశాయిగార్లు (కాంగ్రెసు కార్యదర్శులు) రాజెన్‌బాబుగారిని సముచిత రీతిని గౌరవించారు. ఈ భవనానికి కీర్తిశేషులైన పటేలుగారు 1950 అక్టోబరులో శంకుస్థాపన చేశారు.

తిరిగి తిలంపుగా ప్రభుత్వంవారి ఆయుర్వేద కళాశాలకూ, ఆయుర్వేద ఆస్పత్రికీ వెళ్ళివచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇప్పటికంటె ఉర్దూ ద్వారానే విద్యాబోధనగావిస్తున్నవనీ, అది అటు జాతీయభాషకాదు, ఇటు ప్రాంతీయభాషకాదన్, యీ విశ్వవిద్యాలయ వ్యవహారాలనువిచారించడానికి ముగ్గురు విఖ్యాతి విద్యావేత్తలలో ఒక విచారణ సంఘం నియమించమనీ కోరుతూ ఆంధ్ర

(2-వ పేజీ చూడుము)

వ్యక్తిగత వాంఛకు ప్రాధాన్యం లేదని ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాల విమర్శ

రాజెన్‌బాబు చమత్కార సమాధానం పట్ల హర్షం

హైదరాబాదు, సెప్టెంబరు 1 : ఆగస్టు 30 న రాజేంద్ర ప్రసాదుగారికి తామిచ్చిన విందు సందర్భంలో హైదరాబాదు సంస్థాన భవిష్యత్తునుగురించి నిజాము నవాబుగారు వెల్లడించిన అభిప్రాయాలను హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసువర్గాల వారు ఇవాళ వట్టి అడియాసలకింద జమకట్టారు.

'వ్యక్తుల' ఇటువంటి 'అడియాసలకు' నేటికీ కాంగ్రెసు 'ప్రాధాన్య' మివ్వదని ప్రదేశ కాంగ్రెసు ప్రతినిధి ఒకరు ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు.

నిజాం నవాబుగారికోరికకు రాజెన్‌బాబుగారు బహు చమత్కారంతో రాజనీతి చతురమైన చక్కని జవాబిచ్చినందుకు ఆయన సంతోషం వెల్లడించారు. "ప్రజల మనసుల్లో ఏమైనా అపార్థం ఏర్పడి వున్నట్టయితే దానిని పోగొట్టడానికి రాజెన్‌బాబుగారి ఆ జవాబుచాలు" అనికూడా ఆయన చెప్పారు.

ఆనాడు నిజాముగారు వెల్లడించిన అభిప్రాయాలివి.

"ప్రజాస్వామిక సిద్ధాంతం అన్ని విధాలాఉత్తమోత్తమయినదే. కాని, యీ సంస్థానం విషయంలో ఇదివరకు అనుసరిస్తూ వచ్చిన విధానాన్నే ఇకముందు కూడా అనుసరిస్తూ, సంస్థానానికి సర్వకాలాల్లోనూ అవసరమయిన సుస్థిర ప్రభుత్వం ఇక్కడ నెలకొల్ప సాగించడానికి ఇండియా ప్రభుత్వంవారు తగిన చర్య తీసుకొంటారని నేను నమ్ముతున్నాను."

విందులో, నిజాముగారి విన్నపానికి సమాధానమిస్తూ, అధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారు దేశంలో నిప్రతిరాష్ట్రంలోనూ ప్రజాస్వామికాన్ని నెలకొల్పే మహాకార్యం ప్రస్తావన యెత్తి యిలా అన్నారు : "తమంతట తామే ప్రసాదించుకొన్న రాజ్యాంగాన్ని అమలు జరపడంలో ప్రజల అభిప్రాయ మేమిటో రానున్న ఎన్నికలు ప్రత్యక్ష దృష్టాంతంగా రుజువు చేయగలవు. ఆ ఎన్నికలతో మన దేశంలో స్థిరత్వంతోనూ, సౌభాగ్యంతోనూ కూడిన ఒక కొత్తశకం ప్రారంభం కాగలదు."

నిజాంగారి వైఖరికి మహాదేవ సింగు ఆక్షేపణ

హైదరాబాదు, ఆగస్టు 31 : నిన్న రాత్రి తామిచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ నిజాంగారు రాజెన్‌బాబుగారికి చేసిన సూచనలను ఖండిస్తూ హైదరాబాదు సోషలిస్టుపార్టీ అధ్యక్షుడైన బి. యస్. మహాదేవసింగు గారు నేడు ఒక ప్రకటన చేశారు. సదరు సూచనలు రాజ్యాంగానికి భంగకరమైన ధోరణిలో ఉన్నాయన్నారు. హైదరాబాదు పట్ల వెనుకటి విధానాన్నే అవలంబించమనీ, సుస్థిరప్రభుత్వం నెలకొల్పమనీ కోరడంలో మహాప్రమాదం గర్భీకృతమైవుందని చెప్పారు. స్వాతంత్ర్యంలోనూ, ప్రజాస్వామికంలోనూ ప్రీతికల వారందరూ ఆ సూచనలను హెచ్చరికగా తీసుకొని, ఆ సవాలును ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

నంబూరు రైలుస్టేషన్ వద్ద యువకుని హత్య

మంగళగిరి, ఆగస్టు 31: నంబూరు రైలుస్టేషను సమీపమున 25 సంవత్సరముల వయస్సుగల యువకుని ఎవరో హత్యచేసి రైలుపట్టాలమీద పెట్టి వెళ్ళు తెలియవచ్చినది. తల, పడుము కాళ్లు ముక్కముక్కలుగా అచ్చట పడివుండగా పోలీసువారికి వార్తవచ్చినది. పోలీసువారు పల్లె శవపంచాయితీ చేసి శవమును గుంటూరు పంపారు. ఆ చనిపోయిన వ్యక్తిజేబులో బెజవాడ నుండి నంబూరు టిక్కెట్టు వున్నది. ఎవరైనది తెలియలేదు. అది హత్యఅని నిరూపించుటకు తలమీద గొడ్డలిదెబ్బలు, అచ్చటచ్చట కొడ్డదెబ్బలు కన్పిస్తున్నవట.

జవాన్ సంధి

—(०)—

రష్యా ఆటలు సాగవని అమెరికా విశ్వాసం

వాషింగ్టన్, సెప్టెంబరు 2: జపాన్‌తో శాంతిసంధి ఒప్పందం జరక్కుండా ఆలస్యంచేయడానికి రష్యా శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ఎంత ప్రయత్నించినా, సంధిపత్రంమీద ఇక కొన్నిరోజులలోనే సంతకాలు జరిగి తీరుతవని అమెరికా ఈరాత్రి స్పష్టమైన ప్రకటన చేసింది. శాన్‌ఫ్రాన్సిస్కో సభలో పాల్గొనబోతున్న 51 రాజ్యాల ప్రతినిధులు విలంబనను ఏ మాత్రం సహించబోరట.

గుంటూరు జిల్లాలో కమ్యూనిస్టు ముప్పు

నిర్మూలింప బడినదని డి. ఐ. జి. నంబియార్ ప్రకటన

గుంటూరు, సెప్టెంబరు 1: గుంటూరుజిల్లాలో కమ్యూనిస్టు దౌర్జన్యాల ఉపద్రవం పూర్తిగా నిర్మూలింపబడిందనీ, కమ్యూనిస్టుల రహస్య స్థావరాలన్నీ కనిపెట్టబడినవనీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. కె. కె. నంబియార్ గారు, యిచట పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ చెప్పారు.

కర్నూలుజిల్లాలో యింకా కొంతమంది కమ్యూనిస్టులు దొరకవలసి ఉన్నారని, త్వరలోనే అక్కడ కూడాపరిస్థితిచక్కబడగలదని తెలియజేశారు. తెలంగాణానుంచి కమ్యూనిస్టులు పారుచు ఆంధ్ర జిల్లాలలో రహస్యంగా చొరబడే అవకాశమేమైనా ఉన్నదా అని అడుగగా, అలాంటి ప్రమాదమును నివారించుటకు తగిన జాగ్రత్తలన్నీ తీసుకొంటున్నామని వెల్లడించారు. (పి. టి. ఐ.)

సిద్ధార్థ కళాశాల భవనాలకు శంకుస్థాపన

రాజెన్‌బాబు శుభాకాంక్ష

ఔరంగాబాదు, సెప్టెంబరు 1: "యోగ్యతకూ, గుణానికీ మన దేశీయ విద్యాప్రణాళికలో వాటిస్థానం వాటి కుండి తీరుతుంది" అని అధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు నేటి దినం ఇక్కడి పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీవారి సిద్ధార్థ కళాశాల నూతన భవనాలకుశంకుస్థాపనచేస్తూ చెప్పారు. "ఇప్పటి విద్యాపద్ధతులు వెనుకటి విద్యాపద్ధతులకు అందిలి లోటుపాట్లతో సహా తగునాయియూపమే అయినప్పటికీ, కాలం గడచినకొద్దీ వాటియందు మార్పులు పొడసూపుతున్నా"యన్నారు.

సొసైటీవారు పెద్ద ఆశలతో పూనుకొన్న యీ నిర్మాణకృషికి రాజెన్‌బాబుగారు మహాసంతోషం వెల్లడించారు. ప్రయత్నిస్తే సాధించరానిది కార్యమంటూ వుండదన్నారు.

ఈ కళాశాలకు నిజాం నవాబుగారు 50 వేల రూ.లు విరాళ మిచ్చారు. హైదరాబాదు ప్రభుత్వం వారు 25 వేల రూ.ల వార్షికం మంజూరు చేశారు.

నెహ్రూ-టాండన్ వివాద

పరిష్కారానికి బీహారు నాయకుని సూచన

పాట్నా, సెప్టెంబరు 1: ఢిల్లీ ఏ. ఐ. సి. సి. సమయమున ప్రధాని నెహ్రూ, శ్రీ పురుషోత్తమదాసు టాండన్ గారలు కలిసికొని అన్ని తగాదాలూ పరిష్కరించుకోవాలని ఏ. ఐ. సి. సి. సభ్యుడును, బీహారు కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి అయిన శ్రీ వైద్యనాథప్రసాద్ చౌదరి గారు ఒక ప్రకటనలో సూచిస్తున్నారు.

"కాంగ్రెస్ ప్రత్యేక సమావేశాన్ని జరిపినట్లయితే పరిష్కారం ఆలస్యమవుతుంది. ప్రస్తుత పరిస్థితులలో ఆలస్యం ప్రమాదకరము. ఈ విషయ సమయమున కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, కేంద్ర ఎన్నికల సంఘసభ్యులు తమ బాధ్యతలను గ్రహిస్తారని ఆశిస్తున్నాను. ఈ రెండు సంస్థలను పునర్నిర్మించడానికి కాంగ్రెస్ నియమ నిబంధనావళిని సవరించాల్సిన అవసరం కలిగితే ఈ సంస్థల ప్రతిష్ఠకు భంగం కలుగుతుంది. ప్రస్తుత ప్రతిష్టంభనాన్ని పరిష్కరించడానికి ఈ రెండు సంస్థలసభ్యులు తోడ్పడ వీలవుతుంది. వారు తోడ్పడితే యెడలను, రాజీనామా యిచ్చే యెడలను ఈ రెండు సంస్థల పునర్నిర్మాణం సుకరమవుతుంది. పునర్నిర్మాణానికి తగిన వాతావరణం గూడ యేర్పడుతుంది' అని చౌదరిగారు చెప్పుతున్నారు.

బొంబాయిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారము

పూనా, సెప్టెంబరు 1 : సెప్టెంబరు 16 నుండి 23 వరకు ఒకవారంరోజులు ఎన్నికల ప్రచారం జరపడానికి మహారాష్ట్ర ప్రదేశ కాంగ్రెసు కమిటీ వారు నేడు నిశ్చయించారు. ఆ వారంలో కాంగ్రెస్ ప్రచారకులు సాధ్యమైనంత మంది వోటర్లను కలిసికొని కాంగ్రెస్ విధానమునుగూర్చి, కార్యక్రమమును గూర్చి తెలియజెప్పతారు.

ప్రస్తుత స్థితిలో పండిత నెహ్రూగారి నాయకత్వం దేశానికి అత్యవసరమనే అభిప్రాయాన్ని సభవారు వెలిబుచ్చారని తెలుస్తున్నది.

'80 లక్షలమంది ఫక్తూన్లకూ స్వయంనిర్ణయాధికారంకావాలి'

పఠానిస్థాన్ ఉద్యమంపట్లఆఫ్ఘన్ ప్రోత్సాహం: మాస్కోలోని కాబూల్ రాయబారి వివరణ

మాస్కో, సెప్టెంబరు 1: రష్యాలోని ఆఫ్ఘన్ రాయబారి సుల్తాను అహమ్మదుఖాను నేడు మాస్కో నగరమందు బ్రిటిషు, అమెరికను, ఫ్రెంచి, రష్యను పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, ఇలా అన్నారు:

"1948 సం॥లో ఫక్తూనులు తమకు స్వతంత్రరాజ్యం ఏర్పడాలి అనినిశ్చయించి, తమ ముఖ్యనగరమును వజీర్‌స్థానులో ఏర్పాటు చేసికొని, మీర్జా అలీఖాను గారిని తమకు అధిపతిగా నిర్ణయించుకొన్నారు. ఈ విధంగా ఫక్తూను ఏర్పరచుకొన్న స్వతంత్ర ప్రభుత్వమును ఆఫ్ఘనిస్థాన్ పరిగణించి గౌరవించింది.

ఫక్తూనుల జాతీయస్వాతంత్ర్యోద్యమ వార్షికోత్సవము రేపు జరుపబడును. ఈ ఫక్తూను స్వాతంత్ర్యదినము రోజున వారికి మేము జయవాదములను తెలుపుతున్నాము.

వారి స్వాతంత్ర్యోద్యమంలో వారికి జయముకలుగవలెనని కోరుతున్నాము. వాయవ్యప్రాంతపు కొండజాతులవారి చరిత్రగంథము నారు చెరింది. వారు మాకు సోదరతుల్యులు. వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోను గిల్జిట్‌లోను, చిత్రాల్‌లోను, బెలూచిస్థానులోను నివసించుచున్నటువంటి 80 లక్షల మంది ఫక్తూనులు సాగించుచున్న స్వాతంత్ర్యోద్యమమును ఆఫ్ఘనిస్థాను ప్రభుత్వం హర్షించి ప్రోత్సహించుచున్నది.

ఫక్తూనిస్థాను అని చెప్పబడేప్రాంతం ఇప్పుడు పాకిస్థాను ఏలుబడిక్రింద ఉంది. ఫక్తూనులు తమకు స్వతంత్రపరిపాలన ఉండవలెనా అనే విషయమై స్వయం నిర్ణయాధికారము కలిగి ఉండవలెను. అందుకొరకై జనవాక్య నిర్ధారణ జరుగవలెను. అది వారికి గల హక్కు."

'సూయజ్ కాల్వలో నౌకా నిర్బంధాలు తొలగాలి'

ఈజిప్టుకు భద్రతా మండలి ఆదేశం: ధిక్కరించడానికి కైరో ప్రభుత్వ నిర్ణయం

ఫ్లషింగ్ మెడో, సెప్టెంబరు 1 : సూయజ్ కాలువగుండా ఇజ్రేల్‌కు ప్రయాణంచేసే నౌకలపై ఈజిప్టు విధించిన నిర్బంధాలను ఖండిస్తూ, ఆ నిర్బంధాలను వెంటనే తొలగించమని భద్రతామండలి ఈరోజున ఈజిప్టుకు ఆదేశించింది.

ఈ సందర్భంలో బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలి ఆమోదించినది.

ఆ తీర్మానానికి అనుకూలంగా ఎనిమిది ఓట్లు వచ్చినవి. ఇండియా, జాతీయవాద చైనా, సోవియట్ యూనియన్ తాటస్థ్యం వహించినవి. ఓటింగు జరిగిన వెంటనే తీర్మానాన్ని ఆమోదించినందుకు మండలికి కృతజ్ఞత తెలియపరుస్తూ ఇజ్రేల్ ప్రతినిధి అబ్బాఇబాన్ ఇలా చెప్పారు:— "ఈజిప్టు రాయబారాలద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకొనలేక పోవడం విచారకరంగా ఉన్నది. ఈ విషయమై ఈజిప్టుతో సంభాషణలు జరపడానికి ఇజ్రేల్ సంసిద్ధంగా ఉన్నది."

ఫ్రెంచి ప్రతినిధి ఫ్రాన్సిస్ లాకాస్టి ఇలా చెప్పారు:—"ఈజిప్టు సామరస్యంతో ఈ తగాదా పరిష్కరించుకొనకపోవడం విచారకరమైన విషయం. అట్టి పరిష్కారాన్నే ఫ్రాన్సు వాంఛిస్తున్నది. ఈజిప్టును బెదరించడం మండలి అభిమతం కాదు."

ఈజిప్టు ప్రతినిధి మహమ్మద్ ఫాజీచే ఇలా విమర్శించారు:—"ఈజిప్టు లొంగేటట్లు చేయడానికి మండలిచేసిన ప్రయత్నమే ఇది. ఈ బెదిరింపులకు ఈజిప్టు భయపడదు. ఈ విషయంలో తనకు ఇష్టంవచ్చిన విధానం అనుసరించే హక్కు ఈజిప్టుకు ఉన్నది. ఈ సందర్భంలో నేను వెనుక చేసిన ప్రకటనలు ఈజిప్టు వైఖరిని స్పష్టపరుస్తున్నవి." ఈ తీర్మానాన్ని మండలి ఆమోదించడం విషమ పరిణామాలకు దారితీస్తుందని ఫాజీచే సోమవారం నాడు మండలిలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఇట్టి పద్ధతులను ఈజిప్టు అవలంబించదనీ, అంతర్జాతీయ న్యాయసిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరిస్తుందనీ ఆయన అన్నారు.

మండలి తీర్మానాన్ని ఈజిప్టు పాటించదట

కైరో, సెప్టెంబరు 1: భద్రతా మండలి తీర్మానాన్ని పాటించే ఉద్దేశ్యం ఈజిప్టుకు లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేటిరాత్రి ప్రకటించారు. మండలి తీర్మానాన్ని పరిశీలించే నిమిత్తము ప్రధాని నహాస్‌పాషా రేపు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేస్తారు.

లోగడ పాలస్తీనా వ్యవహారంపై సమితి చేసిన తీర్మానాలను ఇజ్రేల్ అమలుపరచకపోతే మండలి తీర్మానాన్ని ఈజిప్టు పాటించదని ఆ ప్రతినిధి వివరించారు. సూయజ్ కాలువ గుండా ప్రయాణంచేసే అన్ని దేశాల నౌకలకు ఈజిప్టు రేవులలో ఎట్టి సౌకర్యాలు లేకుండా చేయడం జరుగవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

1888 సూయజ్ కాలువ ఒడంబడికపై సంతకాలు చేసిన దేశాలన్నిటిని సమావేశపరచే విషయాన్ని కూడ ఈజిప్టు తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆ ప్రతినిధి సూచించారు.

మండలి తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ, అరబ్ రాజ్యాలన్నీ ఈజిప్టును బలపరుస్తాయని లీగు కార్యదర్శి అజ్జాంపాషా ప్రకటించారు. ఈజిప్టు విదేశాంగ మంత్రి సాలాఎల్ దీన్ పాషా మండలిలో టర్కీ అవలంబించిన వైఖరిని తీవ్రంగా విమర్శించారు. బ్రిటన్‌తో సన్నిహితసంబంధాలున్న ఇండియా కూడా తాటస్థ్యం వహించినప్పుడు, టర్కీ పశ్చిమ రాజ్యాలను బలపరచడం తగదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇజ్రేల్ సంతృప్తి

టెల్ అవీవ్, సెప్టెంబరు 1: ఈజిప్టు విధించిన నిర్బంధాలను ఖండిస్తూ భద్రతామండలి చేసిన తీర్మానంపట్ల ఇజ్రేల్ ప్రభుత్వం నేటిరాత్రి సంతృప్తి వెలిబుచ్చినది.

కళాశాలలలో హిందీ ద్వారా విద్యాబోధ

ప్రాంతీయ విశ్వవిద్యాలయాలకు బొంబాయిప్రభుత్వ తాఖీదు

అహమ్మదాబాదు, ఆగస్టు 31: విశ్వవిద్యాలయ దశలో బోధను ఆంగ్లంలోకాక హిందీలో జరుపుటకు హృదయపూర్వకంగా తోడ్పడాలని కోరలేఖ నొకదానిని బొంబాయి ప్రభుత్వంవారు ప్రాంతీయ విశ్వవిద్యాలయాలవారికి పంపారు. '1955 సం॥ తరువాత ఆంగ్లంలో విద్యబోధించడం యుక్తంకాదు. అన్ని వ్యవహారాలలోను 1955 సం॥ నాటికైనా ఆంగ్లం స్థానే హిందీని ప్రవేశపెట్టాలని రాజ్యాంగవిధానం చెప్పుతున్నది. అందువల్ల కళాశాలలలో యిప్పటినుండి ఆంగ్లంస్థానే హిందీలో విద్యగరపడం అవసరము. కళాశాలలలో ఆంగ్లం నిర్బంధ పాఠ్య విషయంగా వుండవచ్చును.

1955 సం॥ నాటికి అన్ని వ్యవహారాల్లోను హిందీని ప్రవేశపెట్టడానికి యిప్పటినుండీ తగిన చర్యలు గైకొనాలి' అని బొంబాయిప్రభుత్వం వారి లేఖ కోరుతున్నది.

పత్రికా విలేఖరుల స్వాతంత్ర్యం

జెనీవా, సెప్టెంబరు 1 : పత్రికా విలేఖరుల కర్తవ్యనిర్వహణానికి అడ్డంకులు కల్పించడానికై ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి ఆర్థిక సాంఘిక మండలి నేడు ఒక తీర్మానం చేసింది.

పత్రికా విలేఖరుల స్వాతంత్ర్యానికి ఎట్టి ప్రతిబంధకాలు కల్పించవదనీ, విలేఖరులకు విధించిన శిక్షలను రద్దు చేయమనీ ఈ తీర్మానంలో వివిధ దేశాల ప్రభుత్వాలను అభ్యర్థించడమైనది.

తీర్మానానికి అనుకూలంగా 14 ఓట్లు వచ్చినవి. రష్యా, పోలెండు, జెకొస్లొవాకియాలు ప్రతికూలంగా ఓటు చేసినవి. పాకిస్థాన్ తాటస్థ్యం వహించింది.

అమెరికన్ ప్రతినిధి వాల్టర్ కోట్ష్నిగ్ ఇలా చెప్పారు:— "ఈ తీర్మానం ఫలితంగా విలియమ్ ఓటిస్‌ను చెకొస్లొవాకియా ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆశిస్తున్నాను." గూఢచారిగా పని చేసిన నేరంపై అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి విలియమ్ ఓటిస్‌కు చెకొస్లొవాకియా ప్రభుత్వం ఇటీవల 10 సంవత్సరాల కారాగారవాసశిక్ష విధించినది.

తీర్మానంపై జరిగిన చర్చలో "విదేశీయ పత్రికా విలేఖరులు అబద్ధపు వార్తలు పంపించిన కారణంగా పర్షియాలోని వాస్తవస్థితిగతులు ప్రపంచానికి తెలియకుండా పోయి"నట్లు పర్షియా ప్రతినిధి హుస్సేన్ నవాబ్ విమర్శించారు.

రేడియో

సెప్టెంబరు 4 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగునవా॥ 7-15 మద్రాసు (బి) వలె 7 30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

12-30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు హిందీపాఠము మన పక్షిజాలము, కొంగ ప్రసంగం. యు అనసూయ. 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె. 2 15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు సాహిత్య పాఠము నేం నియమావళి. మాతృశోకము. కౌసల్య. ప్రసంగం. ఎస్. సుబ్రహ్మణ్యం. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. అపూర్వ గ్రంథము ప్రసంగం, మాలతీ చందూర్. బృందగానము. పౌరాణిక, తెలిదేవళనౌ ప్రసంగం ఎల్. వి. శాస్త్రి.

సా॥ 5-30 మణి కొండ కమలాదేవి. 5.50 వి. రామచంద్రరావు వయొలిన్. 6-10 స్థానికప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) ఘంటసాల వెంకటేశ్వరరావు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి వంటి వణ. ఈచకోరిక. భక్తిగీతం. విశేషాలు, ప్రకటనలు, ధరలు వాతావరణము. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానము. 7-30 సంగీతరతం. 7-45 చిత్రవాణి (బి). వసియన్‌సామా. ఖాన్‌సేన్ కిషమహల్. పవర్. 8 మానికొండ కమలాదేవి. 8-30 వి. రామచంద్రరావు వయొలిన్. 9 ఆంగ్లమునవా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం. 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 టి. ఎస్. శంకరం. 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు ...

[illegible]

మద్రాసు (బి)

[illegible]

హైదరాబాదు

[illegible]

ఇరిగేషన్ సౌకర్యాలు

59 చిన్న స్కీములకు ప్రభుత్వ మంజూరు

మదరాసు, ఆగస్టు 31: అధిక ఆహారోత్పత్తి కార్యక్రమం క్రింద మదరాసు ప్రభుత్వం రు 6.774 లక్షల విలువగల చిన్న చిన్న నీటి పారుదల స్కీములను మంజూరు చేశారు. ఇందువల్ల 2806 యకరాలు సాగుఅయి 1400 టన్నులు అధికంగా పండగలదని అంచనా వేయబడింది. ఇందు నిమిత్తం వివిధ జిల్లాలలో చెరువుల త్రవ్వటము మరమ్మతులకు మంజూరు చేశారు.

తెలుగు జిల్లాలలో ఈ క్రింది పనులు మంజూరు చేశారు.

చిత్తూరుజిల్లా:- సామంతవాడకొళం కాల్వ పవలం గ్రామంలోని ఊటల కుంట.

నెల్లూరుజిల్లా: యూతిలూరు చెరువు, కొచ్చర్లకోట గ్రామంలోని కొత్త చెరువు.

శ్రీకాకుళం, విశాఖపట్నం:- చీపురుపల్లి తాలూకాలోని కొత్త చెరువు, నల్లబండ, బొబ్బిలి తాలూకా కేవరపల్లి గ్రామంలోని కోటబండ చెరువు.

కృష్ణాజిల్లా:- తిరువూరు తాలూకా పెనుగోలులోని లింగమనోరి చెరువు, విజయవాడ తా॥ నాగలూరులోని రావులచెరువు, గన్నవరం తా॥ నున్న గ్రామంలోని ఎర్రచెరువు, నూజవీడు తా॥ ఓ.చేరులోని కొత్తచెరువు, నున్న గ్రామంలోని జంగమాపుచెరువు, గన్నవరం తా॥ కోథనాద్రి పురంలోని ...

[illegible]

పరిశ్రమల ఉత్పత్తి అభివృద్ధి

భారత ప్రభుత్వం ప్రకటించిన వివరాలు

ఢిల్లీ, సెప్టెంబరు 1: ఈ 1951 సం॥ జనవరి మొదలు జూన్‌వరకు గడచిన అర్ధసంవత్సరములో భారతదేశమందలి యీ దిగువ చెప్పబడిన ఆయా పరిశ్రమల వస్తూత్పత్తి వృద్ధిపొందినదని తెలియజేయుచు యీ క్రింది లెక్క వివరములు నేడు ఢిల్లి ప్రభుత్వాధికారులు ప్రకటించిరి.

నెలసాస్త 1950 సం॥ అంతటిలో 319 లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడెను. కాని, 1951 సం॥ మొదటి 6 మాసాలలో 172½ లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడెను. 1950 సం॥ మొదటి అర్ధభాగంలో 162 లక్షల 8 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయబడెను.

బట్టలపరిశ్రమలో 1951 సం॥ మొదటి అర్ధభాగంలో 201 కోట్ల 40 లక్షల గజాలగుడ్డ ఉత్పత్తి అయింది. 63 కోట్ల 10 లక్షల పౌనుల నూలు ఉత్పత్తి అయింది. కాని, 1950 సం॥ మొదటి అర్ధభాగంలో 189 కోట్ల 90 లక్షల గజాల గుడ్డయున్నూ, 60½ లక్షల పౌనుల నూలున్నూ ఉత్పత్తి అయినాయి. వస్త్రముల ఉత్పత్తి హెచ్చుటంవల్ల ప్రజలకు వస్త్రముల సప్లయి కూడా హెచ్చింది. 1950 లో సగటున మాసమునకు 1 కి 134,000 బేళ్ళ గుడ్డ సప్లయి చేయబడింది. కాని 1951 ...

[illegible]

బాలబాలికా శీలరక్షణ చట్టం

యు. పి. అసెంబ్లీ ఆమోదం

లక్నో, ఆగస్టు 31: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో నేడు బాలబాలికా శీలరక్షణచట్టము ఆమోదింపబడెను. 16 సం॥ల వయస్సునకు లోపల ఉండే బాలికలను అవినీతి ప్రవర్తనకు వంచించిన యెడలను, అట్టి బాలికలను అట్టి ప్రవర్తనలోకి దింపినయెడలను అబాలికను వంచించినవారికి 2 సం॥ ఖైదు శిక్ష విధింపబడును. రూ. 1,000 వరకు జరిమానాకూడా విధింపబడును. అట్టి చిన్న బాలికలు అనగా, వంచింపబడుట కున్నూ, క్రూరంగా బాధింపబడుటకున్నూ వీలైన వయస్సుగల అట్టి పిల్లల విషయములో తల్లిదండ్రులు సక్రమంగా వారిని కాపాడుటకు హామీయిస్తూ ఒక హామీ పత్రమును వ్రాసి యివ్వవలసిన సందర్భావసరం కలిగితే, అట్టి హామీ పత్రమును వారు వ్రాసి యివ్వవలసినదిగా వారిని కోరుటకు యీ ఆక్టు ప్రకారం కోర్టువారికి అధికార మివ్వబడింది. పిల్లలకు సిగరెట్లు వగైరా పొగాకు వస్తువులను అమ్మడం యీ ఆక్టు ప్రకారం నేరం. 12 సం॥లకు తక్కువ వయస్సుగల పిల్లవానికి ఉరిశిక్షగాని ద్వీపాంతరవాస శిక్షగాని విధింపరాదు.

ఏవో కొన్ని అసాధారణ నేర సందర్భములలో మాత్రమే 12 సం॥ తక్కువ వయస్సుగల బిడ్డకు జెయిలు శిక్షవిధించవచ్చు. ఈ బిల్లు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యురాలైన లక్ష్మీదేవిగారిచే ...

[illegible]

లండన్ నుంచి 12 గంటల్లో ఢిల్లీ చేరిన జెట్ విమానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: డీవాలెండ్ కామెట్ అనే బ్రిటిష్ జెట్ విమానం నేటి అపరాహ్ణం 2-40 కు లండన్‌నుండి ఢిల్లీ పాలం విమానాశ్రయానికి వచ్చింది. ఇట్టి జెట్ విమానము ప్రపంచంలో మరొకటిలేదు.

బ్రిటిష్ సప్లయి శాఖవారు ఈ విమానాన్ని బి. ఓ. ఏ. సి వారికి అరువుగా ఇచ్చారు. ఈ వైమానికరంపెనీ వచ్చే సంవత్సర ప్రారంభమున లండన్‌నుండి ఢిల్లీకి జెట్ విమాన సర్వీసుమ నడపదలచుచున్నది.

లండన్‌నుండి కరాచికి ఇది 12 గంటలలో వచ్చింది. మధ్య తెయిరోలా ఆగిన కాలం కలుపుకొని 12 గంటలుమాత్రమే పట్టింది. గంటకు దాదాపు 490 మైళ్ల వేగంతో వచ్చింది.

ఈ సరిక్రొత్త విమానము. అలహాబాదు, కలకత్తా, కరాచీలమీదుగా సోమవారమునాడు తిరిగి లండన్ వెళ్లనుంది. త్వరలో లండన్-ఢిల్లీల మధ్య ఇట్టి విమానాల సర్వీసు ఏర్పడుతుంది.

కాశ్మీర్ సమస్య మూలసూత్రాల ప్రాధాన్యం: నెహ్రూ హెచ్చరిక

శ్రీనగర్, సెప్టెంబరు 1: కాశ్మీర్ విశ్వవిద్యాలయంలో శ్రీ రాజగోపాలాచారి స్నాతకోపన్యాసం అయిపోయిన తర్వాత, కాలం గడపడం కోసం ప్రధాని నెహ్రూ ఒక చిన్న ఉపన్యాసం ఇస్తూ కాశ్మీర్ ఆశయాలు, ...

[illegible]

ఉన్నత విద్య ప్రయోజనం

సాంఘిక కష్టాలన్నింటినీ తీర్చు ...

[illegible]

వివాదాస్పద విషయాల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే శరణ్యం

ప్రధాని నెహ్రూకు స్వామి సీతారాం విజ్ఞప్తి: రాజేన్‌బాబునుగాని వినోబాభావేనుగాని మధ్యవర్తిగా పెట్టాలని సూచన

గుంటూరు, సెప్టెంబరు 2: "వివాదాస్పద విషయాల పరిష్కారానికి, మధ్యవర్తిత్వం గౌరవనీయమైన పద్ధతి అని యీనాడు అందరూ అంగీకరించిరి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో యీపద్ధతికి ప్రధాన మంత్రి నెహ్రూ అంగీకరిస్తే నా తపస్సు ఫలిస్తుంది" అని స్వామి సీతారాంగారు నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూను ఉద్దేశించి యీ విజ్ఞప్తి చేశారు.

"నెహ్రూ దయావర్షాతానికి పూజనీయుడైన వ్యక్తి. ప్రజలందరికి ఆయనంటే గాఢవిశ్వాసం ఉన్నది. ఆయన తలచుకొంటే నిష్పక్షపాతులైన వారు మధ్యవర్తులుగా లభించకపోరు. అయినంతట ఆయనే యీ పనికి పూనుకోవచ్చు. లేదా నేనిదివరలో సూచించినట్లు రాజేన్‌బాబును మధ్యవర్తిగా నియోగించవచ్చు. అధికార ధర్మాలవల్ల తమకు తీరకపోతే, యీ వివాదాస్పద విషయాల పరిష్కార బాధ్యత యావత్తు, గాంధీజీ ప్రియ శిష్యుడైన వినోభాజీకి వప్పగింతపెట ...

[illegible]

జనరల్ రిడ్జివేకు కమ్యూనిస్టుల క్రొత్తసందేశం

కేసాంగు సంభాషణలు విరమించుకున్నట్లు ప్రకటించమని సూచన

టోకియో, సెప్టెంబరు 2: కేసాంగు సంభాషణలను విరమించుకున్నట్లు బహిరంగంగా ఒక ప్రకటన చేయవలసినదనీ, లేకపోతే కేసాంగు ప్రాంతపు తాటస్థ్యాన్ని భగ్నపరిచినట్లు తాము చేసిన ఆరోపణల విషయంలో తగు చర్యలు జరపవలసినదనీ కమ్యూనిస్టు సైన్యాధిపతులు ఈ రోజున జనరల్ రిడ్జివేకు సూచించారు.

ఉత్తర కొరియా సైన్యాధిపతి జనరల్ కిమ్‌ఇల్‌సుంగ్, చైనా కమ్యూనిస్టు ...

[illegible]

అమలాపురం కమీషనర్ పై అవిశ్వాసం

పురపాలకసంఘ తీర్మానం

[illegible]

గుడివాడ విద్యుచ్ఛక్తి కార్పొరేషన్ ఇంజనీరు విషాదమృతి

[illegible]

క్రీడారంగం

[illegible]

ఆదాయపు పన్ను చెల్లింపు

[illegible]

లాసాకు చైనా సైనిక ప్రతినిధిరాక

[illegible]

పత్రికల బిల్లుపై అభిప్రాయ సేకరణ

[illegible]

అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్

సమావేశ ప్రారంభం

[illegible]

విదేశాలకు అమెరికా ఆర్థిక సైనిక సహాయం

ట్రూమన్ ప్రతిపాదనకు సెనేట్‌సభ సవరణ

[illegible]

"రష్యాకు యుద్ధ సంకల్పంలేదు"

బ్రిటిష్ స్త్రీల అభిప్రాయం

[illegible]

యునైటెడ్ డెమాక్రటిక్ పార్టీ

[illegible]

ముఖర్జీ ప్రసంగం

[illegible]

న్యూజీలెండు ఎన్నికలు

ప్రధాని సిడ్నీ హాలెండు పక్షానికి అఖండ విజయం

[illegible]

రాజన్‌బాబు ఉద్బోధ

[illegible]

ఎల్లోరా గుహల సందర్శనం

[illegible]

కీల్పాక్‌లో విద్యార్థుల సంఘర్షణ

17 మందికి గాయాలు

మద్రాసు, సెప్టెంబరు 1: కీల్పాక్‌లోని ఇండియన్ మెడికల్ స్కూల్ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులలో రెండు వర్గాలవారికి గతరాత్రి 12 గంటలకు పూనమల్లి హైరోడ్‌లో సంఘర్షణ జరిగినది. 17 మందికి గాయాలు తగిలినవి. వారిలో ఇరువురిని ఆస్పత్రిలో చేర్చారు. ఉభయ వర్గాలవారిపై పోలీసులు కేసులు పెట్టారు.

హాస్టల్‌లోని మెస్ నిర్వహించడానికి జూలై నెలలో ఒక తమిళ విద్యార్థి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడట. ఆగస్టు నెలలో ఒక కన్నడ విద్యార్థిని ఎన్నుకోవడం జరిగినది. ఆగస్టులో కార్యదర్శిగా వ్యవహరిస్తున్న విద్యార్థి జూలై నెల కార్యదర్శి వ్యవహారాలలోని లోపాలను విమర్శిస్తూ నోటీసు బోర్డులో ఒక నోటీసు అంటించాడట. వార్డెన్ అనుమతి లేకుండా ఆ నోటీసు అక్కడ ఉంచడానికి వీలులేదని రెండవ వర్గంవారు అధిక్షేపించారు. అప్పటినుండి ఆ ఉభయ వర్గాలవారి మధ్య వైషమ్యం ఏర్పడినదట. అది చివరికి కొట్లాటగా పరిణమించినట్లు తెలుస్తున్నది.

రెడ్‌హిల్స్ లేక్‌లో నీటిమట్టం

మద్రాసు, సెప్టెంబరు 1: రెడ్‌హిల్సు లేక్‌లో నీటిమట్టం నిన్న 31.60 నుండి 31.70 కు పెరిగినది. నగరంలోని ప్రజలకు 5 రోజులవరకు సరిపోయేటంత నీరు కొత్తగా ఆ చెరువులో చేరినది.

పోర్టు ట్రస్టు పాలనాధికారులకు విందు

మదరాసు, ఆగస్టు 31: మదరాసు పోర్టు ట్రస్టు అధ్యక్ష పదవి నుండి విరమింపబోతున్న జి. ఏ. అలెగ్జాండరు గారికి కొత్త అధ్యక్షులగు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారిని అభినందించుటకు నిన్న సాయంత్రం ఆంధ్ర వాణిజ్య సంఘ భవనంలో విందు జరిగింది. సంఘాధ్యక్షులు శ్రీ టి. వి. రాజులు శెట్టిగారు పోర్టు ట్రస్టు కొత్త అధ్యక్షునికి ఇతరులకు స్వాగతమిస్తూ ఆంధ్ర వాణిజ్య సంఘంవారు కొత్త అధ్యక్షులకు సహకారం ఇవ్వగలరని వాగ్దానం చేశారు. అలెగ్జాండరు గారు సమర్థమైన విధమున పరిపాలన సాగిస్తూ మదరాసు రేవును మంచి అభివృద్ధిలోకి తెచ్చినందుకు అభినందించారు. శ్రీ జి. యస్. రెడ్డి, శ్రీ పి. వి. రామారావు గుప్తా, శ్రీ గుంటూరు నరసింహారావు గార్లు కూడా పై అభిప్రాయాలతో ఏకీభవించి అలెగ్జాండరు గారి సేవను ప్రస్తుతించారు.

అలెగ్జాండరు గారు సభ్యులు తన్ను గూర్చి ప్రశంసాపూర్వమైన మాటలు చెప్పినందుకు కృతజ్ఞతాపూర్వక వందనములు తెలియజేశారు.

శ్రీ జి. వెంకటేశ్వరన్ గారు వర్తకుల సహకారమును విశేషముగా ఆశించుచున్నట్లు చెప్పారు.

శ్రీ యస్. వెంకటరంగంగారు వందనములర్పించారు.

మద్రాసురాష్ట్ర గ్రామ పంచాయతీల సభ

మద్రాసు, సెప్టెంబరు 1: నరసింహదేవర సత్యనారాయణ గారిలా తెలుపుచున్నారు: మద్రాసు రాష్ట్ర గ్రామ పంచాయతీల తృతీయ మహాసభ సెప్టెంబరు 28, 29 తేదీలలో మద్రాసులో రాజాజీ హాలులో జరుపుటకు ప్రభుత్వమువారు అనుమతించారు. ప్రధానామాత్యులగు గౌ॥ శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా గారు మహాసభను ప్రారంభిస్తారు. శ్రీ టి. ఎ. రామలింగ చెట్టియారు గారు అధ్యక్షత వహిస్తారు. ప్రతినిధి రుసుము చెల్లించుటకు రు/లు రైల్వే ప్రయాణమునకు [illegible] తరగతి టిక్కెట్లు (రానుపోను) ఖర్చులు పంచాయతీనిధి నుంచి వ్యయపరచుటకు లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టరుగారు అనుజ్ఞ యిచ్చారు. పంచాయతీలు ప్రతినిధి రుసుము ప్రతినిధుల పేర్లు, తీర్మానములు శ్రీ నరసింహదేవర సత్యనారాయణ మదరాసు రాష్ట్ర పంచాయతీల సంఘ కార్యదర్శి 379 [illegible] మదరాసు చిరునామాకు పంపవలెను.

రామచంద్రపురం తాలూకా గ్రామ పంచాయతీలసభ యీ 6 వ తేదీన ఆలమూరు కో-ఆపరేటివ్ బ్యాంకు భవనములో నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతను జరుగును.

కమ్యూనిస్టు పార్టీ సభలు

వినుకొండకు 10 మైళ్ల దూరంలో గల అంగలూరు గ్రామములో గతనెల 18 వ తేదీ రాత్రి వినుకొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యమున బహిరంగసభ జరిగింది.

సభకు పేరయ్యచౌదరిగారు అధ్యక్షత వహించారు. గంగినేని వెంకటేశ్వరరావుగారు, కమ్యూనిస్టుపార్టీ ఆశయాలను గురించి ప్రజలకు స్పష్టంగా విశదీకరించారు. ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందని కోరారు.

విస్సంరాజపల్లె

ఈ గ్రామంలో గతనెల 19 వ తేదీ రాత్రి కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యమున బహిరంగసభ జరిగింది. సభకు ఏసుదాసు గారు అధ్యక్షత వహించారు. గంగినేని వెంకటేశ్వరరావుగారు వినుకొండ తాలూకా సర్వవిధాలా వెనుకబడి వున్నదని, దాని అభివృద్ధికి నిరంతరం కృషిచేయాలని ప్రజలను హెచ్చరించారు.

బందరు

పట్టణ కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యమున గతనెల 19 తేదీ సాయంకాలము పురమందిరమున శాంతికాముకుల సభ ఆంధ్రకేసరి పత్రికా సంపాదకులు పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది. శాంతికాముకుల సన్నాహక కమిటీ ఏర్పాటు చేయబడింది. శ్రీ యలమంచిలి నాగభూషణం గారు అధ్యక్షుడుగను, అంకెం వెంకటపతి గారు ఉపాధ్యక్షులుగను, గోవాడ నిరీక్షణరావుగారు కార్యదర్శిగను, పినపాల వెంకటేశ్వరరావు గారు సహాయకార్యదర్శిగాను ఎన్నుకోబడిరి. కార్యవర్గ సభ్యులుగా చిట్టా బాలకృష్ణశాస్త్రి, పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి, కమ్మిలి లక్ష్మణరావు, బేతుమళ్ళ రామచంద్రరావు, మాగంటి కొండయ్య, చిన్నకోట రామచంద్రరావు, యం. భక్తవత్సలం, బూరగడ్డ నిరంజనరావు, పి. రంగారావు, కొడాలి పట్టాభిరామయ్య, కావూరి మద్దిరామయ్య, గాదిరెడ్డి బ్రహ్మయ్యనాయుడు గారలు ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

విజయనగరంలో ప్రజాపార్టీ

విజయనగరం ఆగస్టు 31: కొందరు కాంగ్రెసువాదులు ప్రత్యేక సమావేశం జరిపి ప్రజాపార్టీని స్థాపించుకొన్నారు. ఈ పార్టీ కార్యవర్గంలో ప్రస్తుతం శ్రీ జి. వి. రామదాసు, శ్రీ ఉదయగిరి సీతారామస్వామి, శ్రీరంగుల పద్మనాభస్వామి, వి. లింగమూర్తి, శ్రీరంగం నారాయణబాబు, కరుణాకరం కృష్ణమూర్తి మొదలగువారు గలరు. జి. వి. రామదాసుగారు ప్రస్తుతానికి ఈ ప్రజాపార్టీ స్థానికశాఖకు కన్వీనరుగా పనిచేస్తారు.

రాజమండ్రి కిసాన్‌మజ్దూర్ ప్రజా పార్టీ

రాజమహేంద్రవరం, ఆగస్టు 30: ఇటీవల యిచట బాబాయమ్మ మెమోరియల్ హాలులో యీ పట్టణ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు, రాయపూడి రామకృష్ణారావుగారి అధ్యక్షతను సమావేశమై పట్టణ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేశారు. దీనికి రాయపూడి రామకృష్ణారావుగారు ప్రధాన కార్యదర్శిగను, వంక జగన్నాథశాస్త్రి గారు సహాయ కార్యదర్శిగను నియమింపబడినారు. క్రొవ్విడి లింగరాజు (యం. యల్. ఏ.) డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు (పురపాలక సంఘాధ్యక్షులు), డాక్టర్ వి. వి. ఆర్. దీక్షితులు, తంగిరాల రామశేషు, పి. వి. శేషాద్రి, బి. బి. జి. తిలక్ ప్రభృతులు యీ కమిటీలో ఉన్నారు. కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఆశయములను, యీ పార్టీ నిర్మాణావశ్యకతను వివరిస్తూ రాయపూడి రామకృష్ణారావు, క్రొవ్విడి లింగరాజు, ఏ. బి. నాగేశ్వరరావుగార్లు యీ సమావేశములో ప్రసంగించారు.

మద్యనిషేధ నేరాలు

మంగళగిరి, ఆగస్టు 22: స్థానిక సబ్ మాజిస్ట్రేటు పి. సీతారామయ్య గారు, మద్యనిషేధ చట్టం క్రింద పి. గోపాలం, కె. హనుమంతు, యస్. కోటయ్యలకు మరి యిద్దరికి తలా రు 50/- లున్ను, కె. కోటయ్య, యం. రాఘవులు, యం. కోటయ్య, కె. చందయ్యలకు తలా రు 70/- మస్తాన్ ఖాన్ నాగభూషణంలకు చెరి రు 60/-లు జరిమానా విధించారు. (స్వ. వి.)

ఆహారపరిస్థితిపై చర్చ

అసెంబ్లీసభ్యుల విమర్శకు మంత్రి రోష్ విక్టోరియా సమాధానం

అసెంబ్లీ శనివారం మధ్యాహ్నం సమావేశమైనప్పుడు రాష్ట్రంలోని ఆహారపరిస్థితిపై చర్చ జరిగింది. స్పీకరు శ్రీ జె. శివషణ్ముగం పిళ్ళై అధ్యక్షత వహించారు.

శ్రీ వేదరత్నం పిళ్ళై గారు మాట్లాడిన తరువాత శ్రీ యస్. యస్. వరదాచారి మాట్లాడుతూ మదరాసులో వున్న చిక్కు బియ్యంకి చిక్కువనీ అందువలన ఇప్పటినుండి ప్రభుత్వం ధాన్యాల నిలవను శ్రద్ధవహించాలన్నారు. జిల్లాలను మిగులుజిల్లాలు, తరుగుజిల్లాలుగా విభజించుట పొరపాటు. ఎక్కువ ఉత్పత్తిచేయువారు తక్కువ ఉత్పత్తి చేయువారికి సహాయం చేసే పద్ధతిని యేర్పాటు చెయ్యాలన్నారు. కేవలం దిగుమతులమీద ఆధారపడక ఉత్పత్తిని అధికం చేయుటకుగాను సకాలంలో రైతులకు అప్పు, ఎరువులు అందేటట్లు చూడాలన్నారు.

డిప్యూటీ స్పీకరు శ్రీమతి అమ్మన్న రాజా గారు అధ్యక్షత వహించారు.

హోటళ్లకు, హాస్టల్సుకు వాళ్లకు కావలసిన ధాన్యమును సేకరించుకొనుటకు అవకాశమిచ్చి ప్రభుత్వబాధ్యతను తగ్గించుకోవాలని వరదాచారి గారు సూచించారు.

శ్రీ యల్. యస్. గోపాలస్వామి: రేషనింగ్ రద్దుచేసిన తరువాత పరిస్థితులు కొంత బాగుపడ్డాయి. అమెరికా ధాన్యం రాకతో పరిస్థితి అంత క్లిష్టంగా లేదు. బియ్యం తక్కువని ఒప్పుకున్నా పరిస్థితి చెట్టినాడ్ రాజా చిత్రించినంత ప్రమాదంగా లేదు. రేషనింగ్ రద్దుచేస్తే ఏమీ ముంచుకపోదు. ప్రభుత్వం సేకరించ తగినంత సేకరించి ఇంత మేము ఇస్తామని గ్యారంటీచేసి మిగిలినదానిని స్వేచ్ఛగా కొనుక్కొనుటకు అవకాశమివ్వాలని మధ్యప్రదేశ్‌లో ఆ విధంగా జరుగుతోందని సూచించారు. రైతుకు గిట్టుబాటు అయ్యే ధర ఇవ్వాలన్నారు.

శ్రీ క. లింగరాజు గారు:- ప్రతిసారి ఆహారసమస్యగూర్చి చర్చ జరగటం సభ్యులు తమ శోకాన్ని విలపించటం జరుగుతోంది. ప్రజలస్థితిమాత్రం నానాటికి క్షీణించి పోతున్నది.

డిప్యూటీ స్పీకరు: తెలుగులో మాట్లాడితే మంత్రిగారికి ఎంతవరకు అర్థమౌతుందో ఎంతవరకు ప్రయోజనం వుంటుందో ఆలోచించుకోండి.

శ్రీ లింగరాజు: ఇంగ్లీషులో మాట్లాడాం. ప్రయోజనం లేకపోయింది. తెలుగులో మాట్లాడితే కనీసం వ్రాసేవారికి తేలిగ్గావుండి ప్రజలకు అర్థమౌతుంది. శ్రీ నటేశన్ దారి చూపించారు. తెలుగులోనే మాట్లాడతాను.

నా జిల్లాలో సంచెడుబియ్యం రు 4 లేక రు 5 ల వరకు అమ్ముతోంది. రేషనింగు అమలు జరపటం ఈ ప్రభుత్వానికి తెలియదు. చేతగాదు. అయిదు జిల్లాల్లో ఆహారస్థితి తీసికట్టు అయింది. సభ్యుల కిచ్చిన ప్రకటనలో మొదట్లో వర్షాలు లేవని గోల ఇంకోచోట అతివృష్టిగోల చివరికి ముష్టిలభించిందని సంతోషం వుంది. మెట్టప్రాంతాలలో 4 ఔన్సుల బియ్యం 8 ఔన్సుల గోధుమో ఇతర ధాన్యమో ఇస్తున్నారు. ఇది ఎవరికి ఇస్తూవున్నారో తెలియదు. గోధుమలు పుచ్చిపోయేవరకు ధర రాదు. ఇది ప్రజల అనుభవం. సేకరణ సేకరణ అని ప్రాణాలు తీస్తూవున్నారు. ప్రభుత్వంనుండి ఈ విషయమై రోజుకొక వుత్తర్వు వస్తూవుంటుంది. మెట్టప్రాంతాల్లో సేకరణ లేదన్నారు. మళ్లా వుందన్నారు. సేకరణ ఉద్యోగులను తృప్తిపరచేటప్పటికి రైతుకు ఏమీ లేకుండా మున్నా అవుతోంది. కంట్రోళ్లను సాధ్యమైనంత త్వరలో రద్దుచేసి ప్రజలను ప్రజల ఖర్మానికి వదిలేస్తే సుఖంగానైనా బ్రతుకుతారు. మెట్టప్రాంతాల్లో సేకరణను మానివేయాలని సూచించారు.

ఆర్. వి. స్వామినాథన్ గారు:— ప్రభుత్వం చవకదుకాణాలు గ్రామాల్లో ఎంతో అల్లరి చేస్తేనేగాని తెరవటంలేదు. పెట్టినా బియ్యం లేకుండా పస్తుగ్రాసం ఉంచుతున్నారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని ప్రభుత్వం పరిపాలించాలి.

హెచ్. ఎస్. హుస్సేన్ గారు:- కొన్నిచోట్ల రేషనింగ్ వుంచి కొన్నిచోట్ల రేషనింగ్ రద్దుచేయుటవలన ప్రభుత్వ ద్వంద్వవిధానం ఈ చిక్కులన్నింటికీ కారణమన్నారు.

శ్రీ అనూకెట్టి వెంకట్రామఅయ్యర్ (తమిళంలో) ఆహారధాన్యములు పండించేవారికి అధికం ఉత్పత్తిచేయుటకు ప్రోత్సాహం ఇస్తేనూ, రైతుకు గిట్టుబాటు అయ్యే ధర ఇస్తే ఆహార సమస్య సులభంగా పరిష్కారమౌతుందన్నారు.

తెన్నేటి విశ్వనాథంగారు: "జేళమంతా ప్రాబల్యమైన కంట్రోలు రేషనింగు ఉంటేనేగాని రేషనింగు చెల్లదు. అని అనేక సార్లు నేను చెప్పాను. కంట్రోల్లు సరిగా లేనందువల్ల అవినీతి పెరిగింది. ఎంత గొప్పవారు వీటిని అమలు జరుపుతున్నా, అది సాధ్యంకాకపోతోంది. ప్రభుత్వ ఆర్థిక సలహాదారు ఈ రాష్ట్రంలో 100 కి 84 మంది వినియోజకులు ఉన్నారనుకుంటే మనిషికి ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేబియ్యం 13.12 ఔన్సులు లభింపవచ్చు. యూ. ఎన్. ఓ. లెక్కల ప్రకారం 100 కి 66 మంది వినియోజకులున్నారనుకుంటే 16.71 ఔన్సులు ఇవ్వవచ్చు. కాని [illegible]. ప్రభుత్వంవారు ఒకరు [illegible]న్సులు ఇస్తున్నారు. మూడుగా 12 ఔన్సులు ఇవ్వడంకూడా ఇవ్వవచ్చు. 1946-47 లో 50 లక్షల టన్నుల ఉత్పత్తిఉంటే 16 ఔన్సులు ఇవ్వబడింది. 1949-50 లో పదిలక్షల టన్నులు తగ్గాయనుకోండి. నాలుగు ఔన్సులు తగ్గించి మనిషికి 12 ఔన్సులు ఇవ్వవచ్చునే! గాని ప్రభుత్వం ఉన్న ధాన్యాన్ని సరిగా సేకరించడం లేదు. ఈ మిగులుధాన్యం కొంగమార్కెటుదార్లు, పెగగొట్టే రైతులు, లంచగొండి అధికారులమధ్య నలుగుతోందన్నమాట. కడుపుకోసం పేదజనం పడే పాట్లు చూస్తే కడుపుతరుక్కుపోతుంది. ఈ మధ్య వ్యాసర్పాడి దగ్గిర వేల కొద్దీ బస్తాలధాన్యం ఎలా దొరికింది?

ధాన్యసేకరణపేరిట ప్రభుత్వోద్యోగులు వర్ణనాతీతమైన కృత్యాలు చేస్తున్నారు. ఆహారమంత్రిగారు పరివారం లేకుండా నాతోబాటు వస్తే తూర్పుగోదావరి, విశాఖజిల్లాల్లో అధికారుల వర్తనను చూపిస్తాను.

ఈ రకంగా ధాన్యసేకరణ చిరకాలం సాగిస్తే రైతుల వృత్తి చిత్తశుద్ధి నిలవజాలదనీ లెవీ పద్ధతి అమలు చెయ్యాలనీ ప్రభుత్వ ఆర్థిక సలహాదారు సూచించారు. వారు నియమించుకున్న ఆర్థిక సలహాదారు సలహానైనా ప్రభుత్వం పాటించాలి. లేకపోతే వారి ఉద్యోగాన్ని, సిబ్బందిని ఎత్తివెయ్యవచ్చు.

ప్రతివారూ ఆహారమంత్రి అసమర్థతను విమర్శించారు. ఆయన తరపునగాని, ప్రభుత్వం పక్షానగాని నేను వకాలతు పుచ్చుకోలేదు. గాని ఈ శాఖను ముఖ్యమంత్రితో, సభానాయకులతో పుచ్చుకోవాలి. కేంద్రంలో పండిత నెహ్రూ స్వీకరించాలి. ఇది ఎవరికి పుట్టినబిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తోంది అన్నట్లు కారాదు.

ప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు కోటేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ ప్రభుత్వం అంతులేని అలసత్వాన్ని ప్రదర్శించింది. పూర్తిగా అసమర్థంగా వుంది. తమ పార్టీకి అనుకూలంగా వున్న భాగ్యవంతులకు లొంగిపోయింది. ఎవరన్నా వుద్యోగులు ధాన్యం పట్టుకుంటే మంత్రిగారో, కార్యదర్శిగారో ఆపద్బాంధవులుగా అడ్డుపడుతారు. ఒక్క ఆహారమంత్రేగాక, ప్రభుత్వమంతా ధాన్యసేకరణలో విఫలులయ్యారు.

46-47 సం॥ కన్న ఈ సాలు ధాన్యసేకరణ లక్ష్యాన్ని కారణంలేనిదే తగ్గించి తగ్గించారు. ఇప్పుడు మణుక్కు రూ 11 లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇంతకన్నా హెచ్చుధర వుంది. విదేశాల ధాన్యాలకు ఇంకా హెచ్చు ఇస్తున్నారు. రైతు కొంత త్యాగం చెయ్యాలంటే లాభం లేదు. ధాన్యం ఇతర పంటలు వెయ్యటానికి కూడా అతనికి ప్రోత్సాహం వుండాలి. అతనికి భూమి తప్ప వేరు దిక్కులేదు. కొంచెం హెచ్చు ధరను, ఇచ్చి భూమిలో అతని ఉత్సాహాన్ని పెంచి, రైతులనుంచి హెచ్చు ధాన్యాన్ని సేకరించవచ్చు."

పెన్నలకంటి రాఘవయ్యగారు:— "మిగులుజిల్లాఅయిన నెల్లూరు జిల్లా కూడా లోటు జిల్లాగా మారిపోయింది. నెల్లూరుపట్టణంలో జనాన్ని మూడురకాలగా విభజించారు. కొందరికి రెండు, మరికొందరికి నాల్గు, మరి కొందరికి ఆరు ఔన్సులు బియ్యం ఇస్తారట. మిగతావి జొన్నలో ఏవో ఇస్తారట. ప్రభుత్వం రోజుకొక లెక్క చొ॥న ఇలా లెక్కలు సమర్పించే ఉద్యోగులను బర్తరఫ్ చెయ్యాలి. రైతులకు కొంత బోనసు ఇస్తే వాళ్లదగ్గిరఉన్న ధాన్యాన్ని ఇస్తారు. బ్రతిమాలో, బామాలో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించాలిగాని సరియైన మార్కెటు అనేది లేకుండాచెయ్యడం క్షంతవ్యంగాదు."

ఫెర్నాండెజ్ గారు: "బియ్యం, బియ్యం లేవు, ఇంకా బియ్యం లేవు" అన్నట్లుగా ప్రభుత్వవిధానం ఉన్నది. ఏవిధానో ప్రజకు ప్రభుత్వం బియ్యాన్ని ఇవ్వాలి' అన్నారు.

ఆహారమంత్రి సమాధానం

ఆహారమంత్రి రోష్ విక్టోరియా చర్చకు బదులుఇస్తూ ఇట్లా చెప్పారు.

"మీరంతా సభ్యుల ఉపన్యాసాలు వినియున్నారు. ఆహార పరిస్థితిగురించి అనేకసార్లు చర్చ జరిగింది. సభ్యులకు ప్రాతిపదికగా ఒక స్టేటుమెంటు ఇవ్వుట ఆచారంగా వస్తోంది. ఆ ఆచారం ప్రకారమే ఇప్పుడు కూడా జరిగింది. మనకు పది లక్షల టన్నులు కావలసివుంది. అవి లభించాయి. అవి ఇక్కడే కూర్చుంటే వత్తిడి ప్రభుత్వ జోక్యము లేకుండా రాలేదు. అయితే బియ్యం మాత్రం ఎక్కువ రాలేదు. బియ్యము ఎక్కువ సప్లయి చేయవలసిన ఆవశ్యకత గురించి ఇండియా ప్రభుత్వానికి తెలుపుతూనే వున్నాము. ఇటీవల ఇండియా ప్రభుత్వం 20 వేల టన్నులకు మించి సప్లయి చేయలేమని చెప్పినప్పుడు చాలా ఆశ్చర్యపడ్డాం. కాని మరల 80 వేల టన్నులు పంపుతున్నామన్నారు. మదరాసు ఒక్క బియ్యం తినే రాష్ట్రం కాదనే సంగతిని గుర్తుంచుకోవాలి. బియ్యంకోసం ప్రయత్నం విఫలమైనా ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించలేదు. బర్మాలో బియ్యం వున్నాయంటారు. ఇండియా ఆహార మంత్రి బర్మా రాయబారం వెళ్లారు. ఇక్కడనుంచు మదరాసు ప్రతినిధులతో సంప్రదించారు. బర్మాలో బియ్యం పుష్కలంగా వున్నాయనేది పాత పాట. ఆ పాటలో నిజమేమీ లేదు. ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం చేయవలసిన ప్రయత్నం అంతా చేసింది. రేషనింగ్ రద్దుచేసే నిర్ణయాన్ని అసెంబ్లీ ఆమోదించివుండ. 8 నెలల నుండి అమల్లోవుంది. రేషనింగ్ రద్దు చేసినచోట చౌకధర డిపోలను ఎక్కువ చేశాం. రాష్ట్రంలో ఆహార ఇబ్బంది వున్నచోట గంజిపోసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఇందుకు కేంద్రము నుండికూడా సహాయం లభిస్తోంది. అదీగాక అమెరికా నుండి కూడా రాష్ట్రంలో పంపిణీ నిమిత్తం ఆహార పొట్లాలు కొన్ని అందాయి. "ఓపెన్ మార్కెటు" అనే మాటను ఆక్షేపించారు. రేషనింగ్ లేనిచోట్ల "ఓపెన్ మార్కెటు" అంటే ఏమీ తప్పులేదు. సేకరణ అమల్లోవున్న మిగులు జిల్లాల్లో "ఓపెన్ మార్కెటు" అంటే, బ్లాక్‌మార్కెటు అనే అర్థము చెప్పుకోవచ్చును. ఆహారధాన్యముల ధరలు మన రైతులకు ఇచ్చేది చాలా తక్కువ గాదు. ఇతరులను యెక్కువ ఇవ్వటం లేదా అంటారు. ఇస్తూ వున్నాం. మనం ధాన్యం అవసరంలో వున్నాం. ఎంత ధరైనా యిచ్చి తీసుకోక తప్పదు. రైతులకు సౌకర్యాలను యెక్కువ చేయాలన్నారు. ఆ విషయమై ఆలోచించవచ్చును. మిగులు జిల్లాలలో గూడ స్థితి ఉత్సాహకరంగా లేదు. అనుకోకుండా గోదావరి వరదలు వచ్చాయి. మిగులు జిల్లాలవారే తిని పోతున్నారని తరుగు జిల్లాలవారు భావించకూడదు. చేపలు మంచి ఆహారం తినమని అందరికీ సలహా ఇస్తూ వున్నాను. చేపల ఖరీదు తగ్గించుటకు అనేక మార్గాల కృషి జరుగుతోంది. ప్రజలకు అనవసర కష్టాలు కలుగకుండా కంట్రోల్లు అమలుజరుగునట్లు చూస్తాం. సభ్యులు చేసిన సూచనలను గమనించి ఆహార సమస్యా పరిష్కారమునకు కృషి చేయగలమని హామీ ఇస్తూ వున్నాను. ఏమైనా పరిస్థితి కొందరు సభ్యులు చిత్రించినంత ప్రమాదకరంగా లేదని చెప్పి సభ్యులను సవరణలను ఉపసంహరించుకోవలెనని కోరారు.

సవరణలను ఉపసంహరించుకొన్న తరువాత మంత్రిగారి ప్రతిపాదనను సభవారు అంగీకరించారు.

ప్రభుత్వ ప్రతిపాదన అంగీకరించకపోతే ప్రభుత్వం ఆహార పరిస్థితిని గూర్చి ఆలోచించవలసిన అవసరం లేదుగదా అని గోపాలరెడ్డిగారు అడగ్గా,

స్పీకరు: 'ఓడిపోతే ప్రభుత్వం మీద అవిశ్వాసమే అవుతుంది.' అని అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి: అవిశ్వాసమవుతే వేరే తతంగం ఉందిగదా.

ఏమైనా అది అభిశంసనమే అవుతుందని స్పీకరు అన్నారు.

అంతటితో స్పీకరు సభను సోమవారం 11 గం॥లకు వాయిదా వేశారు.

నెల్లూరులో ఆహారకొరతగూర్చి విజ్ఞాపన

మదరాసు, సెప్టెంబరు 1: నెల్లూరులో రేషన్ దుకాణాలలో బియ్యం సరఫరా వారంలో నాలుగు రోజుల కన్న మించి లేదని మిగులు జిల్లా అన్నిటిలోను నెల్లూరుజిల్లాలోను రేషను 10 ఔన్సుల వరకు పెంచవలెనని ఈ దినం శ్రీ పెన్నలకంటి రాఘవయ్య గారు ఆహారమంత్రి శ్రీ రోష్ విక్టోరియా గారిని కోరారు. సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తామని మంత్రిగారు చెప్పారని తెలుస్తోంది.

ప్రాంతీయ భాషలో వుత్తర ప్రత్యుత్తరాలు

అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, సెప్టెంబరు 1. తూర్పుగోదావరి, తిరుచిరాపల్లి జిల్లాల్లో తప్ప ప్రాంతీయ భాషలో వుత్తర ప్రత్యుత్తరాలు జరిగే విధానము మరే ఇతర జిల్లాల్లో అమలులో లేదని శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ పెన్నలకంటి రాఘవయ్య గారికి తెలిపారు.

శ్రీ విశ్వనాథంగారు అమల్లో వున్నచోట తృప్తికరంగా పనిజరుగుతోందా అని అడిగారు.

అమలుచేసి చూస్తూ వున్నాం అని శ్రీ గోపాలరెడ్డి గారన్నారు.

శ్రీ లింగరాజు: తెలుగు తెలియనివారిని తెలుగు ప్రాంతంలో నియమించుటవల్ల ఈపద్ధతి తృప్తికరంగా అమలు జరుగనిమాట నిజమేనా?

శ్రీ గోపాలరెడ్డి: రాష్ట్రం ఒకటిగా వున్నంతవరకూ తెలుగు తెలియనివారిని వేయకుండా వుండేందుకు వీల్లేదు.

శ్రీ రాఘవయ్య: ఈ పద్ధతిని ఇతర చోట్లకు వ్యాపింప జేయకుండుటకు చిక్కు ఏమిటి? ఉద్యోగుల చిక్కా? ప్రజలవల్ల చిక్కా?

శ్రీ గోపాలరెడ్డి: పరిపాలనా విషయకమైన చిక్కులున్నాయి.

శ్రీ నాగప్ప: ఈ పద్ధతిని రాయలసీమ జిల్లాల్లో కూడా అమలుజరిపి పరిశీలించేదరా?

శ్రీ గోపాలరెడ్డి: తృప్తికరముగా వుంటే ఎప్పుడో అమలు జరిపి వుండేవారం.

సలాం ఆంధ్ర జిల్లాలో తెలుగు తెలియని కలెక్టర్లు డి. యస్. పి. లు, డి. ఇ. ఓలు వున్నారుగదా?

గోపాలరెడ్డి: ఎక్కువమంది వున్నారనుకోను. ఐ. ఎ. యస్. ఆఫీసర్లకు తెలుగు బాగా తెలిసివుండకపోవచ్చు.

శ్రీ కల్లూరు సుబ్బారావు: ప్రాంతీయ భాషలో పరీక్ష అయినవారిని ఆ ప్రాంతంలో నియమించుట ఆచారము గాదా?

గోపాలరెడ్డి: అవును.

శ్రీ రాఘవయ్య: ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పాటు కావాలనే కోరికకు ఇది ఒక కారణం అవదా?

శ్రీ గోపాలరెడ్డి: దీనికీ భాషా ప్రయుక్త రాష్ట్రానికీ ఏమీ సన్నిహిత సంబంధం లేదనుకుంటాను.

బందరు మునిసిపల్ స్టాల్స్ కట్టడములు

లోపాలను సవరించుటకు కమిటీ నియామకం

బందరు, ఆగస్టు 27: ఈ పట్టణంలో డా॥ పట్టాభి మార్కెటు స్టాల్సు కట్టడముల నిర్మాణం విషయంలో, జరిగిన లోపాలను, మార్పులను మొదట వేసిన అంచనాలతో సరిచూసి, నివేదిక తయారుచేసి సమర్పించుటకుగాను, యీ పురపాలక సంఘంవారు, శ్రీయుతులు వి. యం. భీమరాజు, ఎ. వెంకటస్వామి నాయుడు, వి. ధర్మారావునాయుడు (కౌన్సిలర్లు) రిటైర్డ్ ఇంజనీర్లు, ఘాళి పాళ కృష్ణయ్య, యు. నరసింగరావు గార్లతో ఒక కమిటీని నియమిస్తూ తీర్మానించారు.

పురపాలక సంఘసమావేశం, యీ 24 మధ్యాహ్నం, చైర్మన్ అమృత రామయ్యగారి అధ్యక్షతన జరిగింది. ప్రారంభమున, మద్రాసు శాసనసభా సభ్యులు కె. వి. నాచియప్ప గౌండర్ గారి మృతికి సంతాపం తెలుపుతూ 5 నిముషములపాటు సమావేశం వాయిదా వేయబడింది.

సమావేశం తిరిగి ప్రారంభం కాగానే, పన్నుల రివిజన్ సందర్భంలో, పట్టణంలోని, యిండ్లకు నెంబర్లు వేయుటకు అయిన ఖర్చులో కొంత మోసం జరిగిందని, యిందుకు పురపాలకసంఘం అసమ్మతి సూచకంగా సమావేశాన్ని వాయిదా వేయాలని జి. నిరీక్షణ రావుగారు తెచ్చిన విరామ తీర్మానంపై చర్చ జరిగింది. ఇలాంటివోట్లు యికముందు రాకుండా చూడాలని సమావేశంలో తీర్మానింపబడింది.

అనంతరం, డా॥ పట్టాభి మార్కెటు స్టాల్సు కట్టడముల నిమిత్తం, మునిసిపల్ సివిల్ ఇంజనీరుగారు పంపిన 7 లక్షల రూ. ల రివైజ్డు అంచనా సమావేశంలో చర్చకు వచ్చినది. అసలు టెండరుకు భిన్నంగా యేయే మార్పులు చేసినది వాటి వివరాలు తెలుపవలసినదిగా మునుపు 6 మాసముల క్రితము కోరినప్పటికీ, వాటిని యింతవరకు తయారుచేసి పంపనందుకు సివిల్ ఇంజనీర్ గారి చర్యను, సభవారు గర్హించారు. కాంగ్రెసు కౌన్సిలర్ చిన్నకోట వెంకటస్వామి నాయుడు గారు మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ప్రభుత్వంవారి ఆమోదం పొందకుండా, యీ స్టాల్సు కట్టడమైనదని ఆక్షేపించారు. ఈ కట్టడాల విషయంలో జరిగిన అక్రమాలను మోసాలను తుర్లపాటి వెంకటేశ్వర రావు గారు తెలిపినా వాటిని నిర్లక్ష్యం చేయుటమైనదని, వారి ఫిర్యాదు వచ్చినపుడే విచారించిన లోపాలుండేవిగావని, వి. యం. భీమరాజు గారు అన్నారు. పిదప యీ విషయాలన్నీ విచారించి నివేదిక సమర్పించేందుకు, పైన పేర్కొన్న కమిటీని యేర్పాటు చేస్తూ సమావేశంలో తీర్మానించడమైనది. (స్వ. వి.)

పెడనలో స్త్రీలకు విద్యాకేంద్రం

బందరు, ఆగస్టు 28: స్వాతంత్ర్య దినోత్సవమురోజున పెడన గ్రామములో స్త్రీ వయోజన విద్యాకేంద్రమును స్కూల్సు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు వి. శ్రీరాంగారు ప్రారంభోత్సవం చేశారు. ఆ రోజునే తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మాధవపెద్ది నాగేశ్వరరావు గారు పెడన హిందూబాలుర ప్రాథమిక పాఠశాలలో కదుళ్లతో నూలు తయారుచేయు పద్ధతిని ప్రారంభించారు. (స్వ. వి.)

అనకాపల్లిలో దొంగతనాలు

అనకాపల్లి, ఆగస్టు 27: నిన్న రాత్రి పున్‌పేటలో చిన్ని ఆదినారాయణ గారి యింట్లో దొంగలు ప్రవేశించి 30 తులాల బంగారం యెత్తుకుపోయినారు.

యిటీవల బజారులో బట్టల దుకాణంలో రు. 500/-లు విలువగల బట్టలు దొంగిలింపబడినవి. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

తెనాలి మునిసిపల్ కమీషనరు

తెనాలి, ఆగస్టు 20: స్థానిక మునిసిపల్ కమీషనరు సి. వి. సుబ్బయ్య చౌదరిగారు సెలవుమీద వెళ్లియున్న సందర్భంలో వారిస్థానే పి. నాగరత్నంగారు కమీషనరుగా ఛార్జి తీసికొన్నారు. (స్వ. వి.)

తెనాలికి కొత్త సబ్ జడ్జి

తెనాలి, ఆగస్టు 20: ఇచట యింతవరకు సబ్‌జడ్జిగా పనిచేస్తున్న శ్రీ పోలారెడ్డిగారు ఒంగోలుకు బదిలీ అయిన సందర్భంలో వారిస్థానే జనాబ్ జబ్బార్ సాహెబుగారు సబ్‌జడ్జిగా ఛార్జి తీసికొన్నారు.

కీ॥ శే॥ ఆవటపల్లి రామచంద్రరావుగారు

తెనాలి, ఆగస్టు 30: ఇచట తాలూకా హైస్కూలులో చిరకాలమునుండి ఉపాధ్యాయులుగా వున్న శ్రీ ఆవటపల్లి రామచంద్రరావు బి. ఏ. యల్. టి. గారు యీ 27 వ తేదీన [illegible]లో మరణించారు. ఇచ్చట ఈ వార్త తెలియగానే తెనాలి తాలూకా హైస్కూలు మూసివేయబడినది. హైస్కూలు ఉపాధ్యాయ బృందంవారు శ్రీ బి. [illegible]రావు (హెడ్మాస్టరు) గారి అధ్యక్షతను సమావేశమై శ్రీ రామచంద్రరావుగారి మరణమునకు చింతించుచూ వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేయుచూ తీర్మానించారు.

ప్రకాశంగారి జన్మదినోత్సవసభలు

రాజమండ్రి

టంగుటూరి ప్రకాశం పంతులు గారి 80 వ జన్మదినోత్సవము శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతను యీ 23 సాయంకాలము చిన్నగట్టు వీధిలో జరిగినది. రాయపూడి రామకృష్ణారావుగారు, పైడిమర్రి సత్యనారాయణ గారు, శ్రీ శిరపు కన్నయ్యరెడ్డి గారు ప్రకాశంగారిజీవిత విశేషాలను గురించి మాట్లాడిరి. డా॥ ఎ. బి. నాగేశ్వరరావుగారు వందన సమర్పణతో సభముగిసింది. స్వ. వి.

గన్నవరం

శ్రీ టంగుటూరి ప్రకాశంగారి జన్మదిన సందర్భమున ఈ 23 వ యిచ్చట అబ్దుల్ నాయక్ సాహెబ్ అధ్యక్షతను సభజరిగింది. సభలో తుర్లపాటి వెంకట కుటుంబ రావు గారు ప్రకాశంగారి జీవిత విశేషములను గూర్చి ఉపన్యసించారు. భగవంతుడు దీర్ఘ ఆయురారోగ్యములను ప్రకాశంగారికి ప్రసాదించవలసిందిగా కోరారు.

ప్రకాశంగారి పర్యటన

మద్రాసు, సెప్టెంబరు 2: ఆంధ్ర కిసాన్ మజ్దూరు పార్టీ నాయకులు ప్రకాశంగారు ఇవాళ విజయవాడకు వెళ్లారు. 4 వ తేదీ ఆంధ్ర కిసాన్ మజ్దూర్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరుపుతారు. 5 వ తేదీన నర్సరావుపేటలో జరిగే గుంటూరుజిల్లా ప్రజాపార్టీ కన్వెన్షన్‌కు హాజరై, జిల్లా అడ్‌హాక్ కమిటీని యేర్పరుస్తారు. 6 వ తేదీ వినుకొండ తాలూకా పర్యటన 7వ తేదీకడపజిల్లా ప్రజాపార్టీ అడ్‌హాక్ కమిటీ నిర్మాణం 8, చిత్తూరుజిల్లా అడ్‌హాక్ కమిటీ (తిరుపతిలో) నిర్మాణం మొదలగు పనులుజరిపి 9 వ తేదీ వెల్లూరుజిల్లా నార్త్ ఆర్కాట్ జిల్లా ప్రజాపార్టీసభకు హాజరవుతారు. ఆ రాత్రి కారులో మద్రాసు వస్తారు.

మంగళగిరి జాతీయ చేనేత కాంగ్రెసులో చీలికలు

మంగళగిరి, ఆగస్టు 22: ఈ పట్టణ జాతీయ చేనేత కాంగ్రెసులో చీలికలు యేర్పడగా ఒక వర్గమువారు డి. లక్ష్మీనారాయణగారి అధ్యక్షత క్రింద సమావేశమై కె. అంజనేయులుగారు (అధ్యక్షుడు) వి. వీరరాఘవులు గారు (కార్యదర్శి) మరి తొమ్మిది మందితో కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

ఈపట్టణ జాతీయ చేనేత కాంగ్రెసులో మరో వర్గమువారు సమావేశమై సోముల నారాయణ (అధ్యక్షులు) గంజి పున్నయ్య (కార్యదర్శి) శ్రీ జొన్నాదుల వెంకటేశ్వర్లుగారు (కోశాధికారి) గారలను మరి నలుగురిని నూతన కార్యవర్గమునకు ఎన్నుకొన్నారు. లోగడ సంఘ అధ్యక్షులగు అదామర్ల లక్ష్మీనారాయణగారి ప్రవర్తన బాగా లేదని వారిని అధ్యక్ష స్థానము నుంచి తొలగించుచూ తీర్మానించారు. (స్వ.వి.)

రైల్వే పనివారి కోర్కెలపై చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: అపరిష్కృతంగా వున్న తగాదాలపరిష్కారానికి అ. భా. రైల్వే పనివారి ఫెడరేషను ప్రతినిధులకును, రైల్వే శాఖ ప్రతినిధులకును మధ్య జరుగుచున్న సంభాషణలలో మొదటిదశ ఆశాభావంతో నేడు సమాప్తమైంది. పనివారి ముఖ్య యిబ్బందులను పరిష్కరించాల్సిన పద్ధతి విషయమై నేటిసభలో ఉభయ పక్షాలవారికి ఏకీభావం కుదిరిందని తెలుస్తున్నది. ఈకష్టనిష్ఠురాలను చర్చించడానికి అవసరమైన విషయజాలాన్ని ఉభయపక్షాలవారు సేకరించిన తరువాత త్వరలో ఈ సంభాషణలు తిరిగిప్రారంభమవుతవి. నేటిసభ దాదాపు 3 గంటలసేపు జరిగింది. ఈసభలో రైల్వే పనివారి ఫెడరేషను పక్షమున శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ ఎస్. గురుస్వామిగారలును, రైల్వేశాఖ పక్షమున శ్రీ గోపాలస్వామి అయ్యంగారు, శ్రీ కె. సంతానం, శ్రీ నీలకంఠం (రైల్వే బోర్డు సభ్యులు) గారలును పాల్గొన్నారు.

దక్షిణ రైల్వే

కాట్పాడి - పాకాల మధ్య రీలేయింగ్ పనుల సందర్భమున కంకర రాతి పని నిర్వహించుట.

పై పనికి $1\frac{1}{2}$" సైజు రాతికంకర సప్లయి చేసి రైలులో పంపుటకు సీలు వేసిన టెండర్లు సదరన్ రైల్వే రీజియనల్ యింజనీరుగారిచే మైసూరులో వారి ఆఫీసువద్ద 1951-వ సం॥ సెప్టెంబరు 21-వ తేది శుక్రవారము పగలు 12 గంటలవరకు తీసుకొనబడును.

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. మద్రాసు 3, సదరన్ రైల్వే, ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు గాని మైసూరులో ని చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు గాని సెట్టు 1-కి రు. 10/-లు చెల్లించి సదరు రశీదును చూపించి మైసూరులోని సదరన్ రైల్వే రీజియనల్ యింజనీరునుండి టెండరు ఫారములు పొందవచ్చును.

జపాను శాంతిసంధి

అమెరికా విమర్శలకు భారత ప్రభుత్వ సమాధానం

శాన్‌ఫ్రాన్సిస్కోలో సెప్టెంబరు 4 న జరిగే జపాన్ శాంతి ఒడంబడిక సభలో పాల్గొననని భారత ప్రభుత్వం అమెరికాకు స్పష్టం చేసింది. భారత ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ అమెరికా విదేశాంగశాఖ ఒక లేఖ వ్రాసింది. అందుకు భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ ఆగస్టు 28వ సమాధానం పంపింది. అమెరికా తయారుచేసిన ముసాయిదాను భారత ప్రభుత్వం ఎందుకు అంగీకరింపలేకపోయిందో, ఈ ఒడంబడికలోని అసలు లోపాలు యేమిటో ...

'హిందూ, సిక్కు మతాల సంస్కృతి ఒకటే'

మాస్టర్ తారాసింగ్ ప్రసంగం

అమృతసర్, ఆగస్టు 31: ఇచ్చట జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ హిందూ, సిక్కు సంస్కృతుల యొక్క మూలసూత్రాలు ఒకటేనని, ఇక వారిలో వారికి పొరపు ఏమన్నా వుంటే, అది గృహచ్ఛిద్రాలకు సంబంధించిందే గాని మరొకటి కాదని మాస్టర్ తారాసింగ్ ఉద్ఘాటించారు.

కొన్ని పాకిస్తానీ పత్రికలు సిక్కులు హిందువులను నమ్మడం తగదని చేస్తున్న ప్రచారానికి జవాబు ఇస్తూ కురాన్ పుస్తకం ప్రమాణంచేసి, గురుగోవిందసింహుణ్ణి మోసం చేసిన ఈ ముస్లింలను సిక్కులు నమ్మడం ఎలా ...

కాశ్మీర్ భవిష్యత్తు

యూనివర్శిటీ విద్యార్థుల బాధ్యత: రాజాజీ హితవు

శ్రీనగర్, సెప్టెంబరు 1: భారత ప్రభుత్వ హోంశాఖా మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ వేళ యిక్కడ జమ్ము కాశ్మీర్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తూ "వాస్తవానికి కాశ్మీర్ భవిష్యత్తు భద్రతామండలిమీదగాని రాజ్యాంగ పరిషత్తుమీదగాని ఆధారపడలేదు; అది కాశ్మీర్ విశ్వవిద్యాలయం చేతుల్లో వుంది. సంస్థానం అభివృద్ధిలోకి వచ్చినా లేక అధఃపాతాళానికి అణగారిపోయినా అందుకు కర్తలుమీరే. అని" అక్కడ సమావిష్టులైన విద్యార్థు ...

ఇండియాకు ఆర్థిక సహాయంచేయరాదట

అమెరికా రిపబ్లికన్ సెనేటర్ల ధోరణి

వాషింగ్టన్, ఆగస్టు 31: ఫ్రిస్కో సమావేశంలో పాల్గొనడానికి ఇండియా నిరాకరించింది. కాబట్టి ఇండియాకు ఆర్థిక సహాయం చేయరాదని సెనేట్‌లో అమెరికా రిపబ్లికన్ పక్షం తాలూకు సెనెటర్లు పట్టు బట్టవచ్చునని అనుకుంటున్నారు.

కమ్యూనిస్టు దేశాలుకాని దేశాలకు సహాయంచేసే నిమిత్తం ట్రూమన్ ప్రతిపాదించిన 8500 మిలియన్ల డాలర్లలోను ఇండియా కని ప్రత్యేకంగా 50 లక్షల డాలర్లు కేటాయింపబడి వున్నాయి.

అయితే, ప్రభుత్వ వర్గీయ రైన డెమాక్రాట్లకు గూడా ఇండియా వైఖరిలో పాన్ని నిరాశనుకల్గించింది. గాని, ...

మా బొంబయి లేఖ

ఈసారి బొంబయి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎస్. కె. పాటిల్?

అనారోగ్య కారణంగా బి. జి. ఖేర్ ఎన్నికల్లో పాల్గొనకపోయే సూచన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కాంగ్రెసు పక్షము బొంబాయి నగరంలో మాత్రము ఎన్నికల ప్రచారము ఆరంభించినది. ఎన్నికలలో అందరూ పాల్గొనవలెనని కాంగ్రెసు నాయకులను అక్కడక్కడ ప్రబోధిస్తూన్నారు. కాని తీవ్రమైన ప్రచారము అభ్యర్థులను నిర్ణయించువరకూ జరుగదు. ఈ లోపుగ బొంబయి మంత్రివర్గమునకు రాగలసంవత్సరం నుండి ప్రధాని ఎవరగుదురా అను ఆలోచనలు మాత్రము బయలుదేరాయి.

దేశరక్షణలో యువకుల బాధ్యత

పశ్చిమ బెంగాలు గవర్నర్ కట్జూ ఉద్బోధ

కలకత్తా, ఆగస్టు 31: దేశంకోసం సర్వత్యాగాలు చేయవలసివచ్చి ...

కప్పిపుచ్చిన ఆదాయ మొత్తాలు

భారత ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 29: ఇదివరకు యుద్ధకాలంలో గడించిన ఆదాయపు మొత్తములను ఆసాములు కొందరు తమ లెక్కలలో చూపించక ఆదాయపు పన్నును చెల్లించకుండా తప్పించుకొనుటకై కప్పిపుచ్చిరి. అట్టివారు తాము కప్పిపుచ్చిన ఆదాయపు మొత్తములను తమంతట తామే ఆగస్టు 31 తేదీలోగా ప్రభుత్వమునకు తెలియజేసినట్లయితే, అట్టివారిమీద ప్రాసిక్యూషన్లు ఏమీ జరుపబడవు గనుక, నిర్భయంగా తెలియజేయవలసినదని ఇండియా ప్రభుత్వము ఒక విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞాపన ననుసరించి 100 మంది యింతవరకు తమ గుప్తాదాయముల లెక్కలను తమంతట తాము వెల్లడించారు. మొత్తము సుమారు రూ 1 కోటి ఆదాయం బయటపడింది. దానిమీద గవర్నమెంటుకు వసూలుకాగల ఆదాయపు పన్ను రూ. 50 లక్షలు ఉండగలదు. అని నేడు ఇండియా ప్రభుత్వ ఖజానాశాఖా సహాయమంత్రి మహావీరత్యాగిగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. నిగూఢంగా ఉంచిన ఆదాయములను కేంద్రప్రభుత్వ రెవిన్యూబోర్డు వారికే వెల్లడించవలసినదని కోరిఉందున, సదరు గుప్తాదాయముల లెక్కలను వారికే నివేదించాలిగాని ఆయా ప్రాంతాలలోని ఇంకంటాక్సు ఆఫీసర్లకు వెల్లడించకూడదనియు, ఇంకంటాక్సు ఆఫీసర్లకు ...

శ్రీనగర్‌లో నెహ్రూ

కమ్యూనిస్టు సైన్యాలపై యాటంబాంబు వేయాలి

మేకదాటు ప్రాజెక్టు

మైసూరు మద్రాసు ప్రభుత్వాల చర్చల ఆధారపటం

యుగోస్లావియాపై రష్యా దురాక్రమణ జరిపితే....

ప్రపంచయుద్ధం తప్పదని హెరిమన్‌కు టిటో స్పష్టీకరణ

ఇండియన్ కంపెనీల చట్టసవరణ బిల్లు

సెలెక్టుకమిటీ సిఫార్సులు: దేశముఖ్ నివేదిక

దక్షిణ రైల్వే

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.